

మళ్లీ తెలంగాణలో పడిపోతున్న

# ఉష్ణోగ్రతలు

## పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణ వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. చలి విపరీతంగా ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. వృద్ధు లు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో పొగమంచు కూడా దట్టంగా కురుస్తోంది. దీంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు వారం రోజుల తర్వాత సోమవారం ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. హైదరాబాద్ నగర శివార్లతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివా రం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు నగర శివార్లలోని మొయినాబాద్‌లో 9.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పలు చోట్ల 6.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ మూడు రోజుల్లో పొద్దున్నే పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.



90 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసిన

# ఇజ్రాయెల్

## గాజాలో ఘన స్వాగతం..

గాజా స్ట్రిప్: ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ఫుల్ పడింది. ఇరు పక్షాలు కాల్పుల విమరణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీంతో చిరకాలంగా ఎదురుచూస్తున్న కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరు పక్షాలు తమ వద్ద బందీలుగా ఉన్న వారిని విడుదల చేస్తున్నాయి. ఇందులో భాగంగా రోమి గోనెన్, ఎమిలీ దామరి, డోరోన్ స్టీన్‌బ్రెచర్ అనే ముగ్గురు మహిళా బందీలను హమాస్ ఆదివారం విడుదల చేసింది. ప్రతిగా ఇజ్రాయెల్ కూడా తమ జైళ్లలో ఉన్న 90 మంది పాలస్తీనియనన్లకు విముక్తి కల్పించింది. వారిని రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. దీంతో సోమవారం వారు ప్రత్యేక బస్సుల్లో గ్రాజా స్ట్రిప్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి పాలస్తీనా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వారిని చూసేందుకు భారీ సంఖ్యలు పాలస్తీనియన్లు తరలివచ్చారు. ఇన్నాళ్లు ఇజ్రాయెల్ చెరలో ఉన్న తమ వారిని చూసుకుని కుటుంబ సభ్యులు కంటతపడిపెట్టారు. కాగా, ఒప్పందంలో భాగంగా తొలి విడతగా ఇజ్రాయెల్ 90 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.



దావోస్ చేరుకున్న

# సీఎం చంద్రబాబు

## ఘనంగా స్వాగతించిన ఎన్నారై పోరమ్ సభ్యులు



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనడానికి నిన్న అర్థరాత్రి న్యూఢిల్లీ నుండి బయలుదేరిన ఏపీ సీఎం చంద్రబాబు బృందం సోమవారం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ఎన్‌ఆర్‌ఐలు కలిసి చం ద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. సీఎంతోపా టుగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికా రులు ఉన్నారు. జ్యూరిచ్‌లో పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సమావేశం కానుంది.



దావోస్ చేసుకున్న

# సీఎం రేవంత్ బృందం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్టానిక్రి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది.

# ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతులు భేటీ



వాషింగ్టన్ డిసి : అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ఒక రోజు ముందు డోనాల్డ్ ట్రంప్‌తో రిలయన్స్ ఇండిస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ దంపతులు భేటీ అయ్యారు. యుఎస్ క్యాపిటల్‌లో జరిగే ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంబానీ దంపతులు హాజరుకానున్నారని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. ట్రంప్ క్యాబినెట్ మంత్రులు, అధికారులు, ఇతర ప్రముఖ అతిథులతో ఈ జంట కూడా వేదికపై ఉంటారని పేర్కొన్నారు. ముకేశ్ అంబానీ, ఆయన భార్య, రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబాని ఈ నెల 18నే వాషింగ్టన్ చేరుకున్నారు. ఆదివారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత ప్రభుత్వం తరపున కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతారు.



కుంభమేళాకు పెరుగుతున్న

# భక్తజన తాకిడి

## దేశవిదేశీ భక్తుల రాకతో ప్రత్యేక ఆకర్శణ

ప్రయాగ్‌రాజ్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : కుంభవేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండి పోతోంది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్య స్నానాలే కనిపిస్తున్నాయి. రోజూ రెండుకోట్లకు తగ్గకుం డా భక్తులు వస్తున్నట్లుగా అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నా నాలు చేస్తున్నారు. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఆధ్యా త్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. నదీ స్నానం సర్వ పాప హరణం అని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. అందులోనూ పరమ పవిత్రమైన గంగా నది, తోడుగా యమున, అంత ర్వాహినిగా సరస్వతి ఒకేచోట..



జగన్ బెయిల్ రద్దు కేసులో

# కీలక పరిణామం

## ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు విచారణ 27వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసుల ను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీం కోర్టు రిజిస్టీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణ యంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనా నికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘు రామరాజు తరఫు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తు న్నందు న ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడం.



విశాఖపట్టణం, జనవరి 20: విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. ఈ విషయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఉక్కు రంగం ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అనే నినాదంతో, ఎన్నో పోరాటాలతో ఏర్పాటైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, రాజకీయ పార్టీలు చాలా రోజులుగా పోరాటం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలువరిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది."విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. నిన్నటి మంత్రివర్గ సమావేశంలో, ఈ ప్లాంట్ కోసం రూ. 10,000 కోట్లకు పైగా ఈక్విటీ మద్దతును అందించాలని నిర్ణయించాము. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఉక్కు రంగం ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాము"- ప్రధాని మోదీవిశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తేవడమే కేంద్రం లక్ష్యమని కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. రానున్న రెండు, మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ ను దేశంలోనే నంబర్ వన్ గా చేస్తామన్నారు. ఇకపై స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదన్నారు. ఈరోజు ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ మొదటిదేనని, భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక సాయాల ప్రకటనలు చేస్తామని కేంద్రమంత్రి ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలిచారు. ఓటు వేసే వరకు అన్ని అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొన్న మా నాయకులు, కార్యకర్తల కృషి అంకితభావం ఫలితంగా భావిస్తున్నాను. వారి అచంచలమైన నిబద్ధతకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అద్భుతమైన విజయానికి వారిని అభినందిస్తున్నాను. ప్రధాని మోదీ స్టీల్ ప్లాంట్‌కు అచంచలమైన మద్దతు ఇచ్చినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది వికసిత్ భారత్ - వికసిత్ ఆంధ్రలో భాగంగా ప్రధానమంత్రి మోదీ జాతి నిర్మాణం, దార్శనికతకు దోహదపడుతుందని నేను హామీ ఇస్తున్నాను.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి.కుమారస్వామి మద్దతు, సానుకూల ప్రతిస్పందనకు ప్రత్యేక ధన్యవాదాలు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఒక కర్మాగారం కంటే ఎక్కువ - ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల పోరాటాలు, స్ఫూర్తికి స్మారక చిహ్నంగా నిలుస్తుంది. అందరి హృదయాలలో, ముఖ్యంగా వైజాగ్ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇది కేవలం ఎన్నికల హామీ కాదు. ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు రాబోతున్నాయి"- సీఎం చంద్రబాబు"ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అంటూ ఒకనాడు ఆంధ్రులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేస్తామని కేంద్రం అంటే కేవలం రూ.7000 కోట్లకు అమ్మేయడానికి ఓకే అన్నది గత వైసీపీ ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ భూములను కారు చౌకగా కొట్టేయడానికి ప్లాన్ చేసింది జగన్ అండ్ కో. కానీ విశాఖ ఉక్కుకు అండగా నిలబడ్డారు చంద్రబాబు. కేంద్రాన్ని ఒప్పించి రూ.11,440 కోట్ల రివైవల్ ప్యాకేజిని సాధించారు" అని టీడీపీ ట్వీట్ చేసింది.

హర్షించదగ్గమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం చివ్వెంల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల పాఠశాల/జూనియర్ కళాశాలను సువేన్ ఫార్మాస్యూటికల్స్ ప్రతినిధుల బృందంతో కలిసి సందర్శించిన సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడారు. సువెన్ కంపెనీ వారు తమ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సురక్షిత మంచినీరు ఇంటింటికి అందిస్తున్నారని, ఇటీవల ఆరోగ్య శిబిరం కూడా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ప్రజలకు అవసరమైన మెడిసిన్ లను కూడా ఇంటింటికి పంపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల మరమ్మతులకు సంబంధించి టాయిలెట్స్, డ్యూయల్ బెంచీలు, టేబుళ్లు, డార్మెంట్స్ రూమ్స్, డ్రైనేజీ మొదలగు పనులను పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలో చేయాల్సిన, అవసరమైన పనులన్నింటికీ ఎస్టిమేషన్ వేసి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్ప్రెడ్ ఇండియా, సువెన్ ఫార్మస్యూటికల్స్ విద్యారంగ అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఇమాంపేట లో గల బాలికల మైనార్టీ పాఠశాలకు ప్రహరీ గోడ, ఆటస్థలం అభివృద్ధి తదితర పనులు పూర్తయి నందన జనవరి 26న ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సువన్ ఫార్మాస్యూటికల్స్ ప్లాంట్ హెడ్ రమేష్ బాబు, హెచ్ఆర్ అడ్మిన్, సీనియర్ మేనేజర్ వెంకటరమణ, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు చుక్కలే



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ పోలీసులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. అమెరికా ఉన్న నిందితులను ఎలాగైనా ఇండియాకు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నిందితులు ఏదో ఒక రూపంలో తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో సరికొత్త అస్త్రాన్ని ప్రయోగించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర హోంశాఖకు నివేదిక వెళ్లినట్టు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపైనే గడిచింది. తొలుత ఫోన్ ట్యాపింగ్ పై దృష్టి సారించారు పోలీసులు. ఈ క్రమంలో చాలామందిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే పలువురు రిమాండ్‌లో ఉన్నారు. కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు కీలక నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు. వారిని రప్పించేందుకు పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. ఎప్పటికప్పుడు తిప్పుకొడుతూ వస్తున్నారు నిందితులు.పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు.. అమెరికాలో ఉన్న ఇద్దరు నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై ఎక్స్‌ట్రడిషన్ అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించుకున్నారట పోలీసులు. కరుడుగట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్-అమెరికా మధ్య ఉన్న ఒప్పందాన్ని తెరపై తెచ్చారు. ఈ క్రమంలో సీఐడీ ద్వారా కేంద్ర హోంశాఖకు నివేదిక సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి విదేశాంగ శాఖ ద్వారా అమెరికాకు నివేదిక వెళ్లాల్సివుంది. అమెరికా ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకుంటే కచ్చితంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు భారత్ రావడం ఖాయమన్నమాట.ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేశారు తెలంగాణ పోలీసులు. విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా ఇంటర్ పోల్‌కు సమాచారం పంపించారు. దీనిపై నిందితులు విదేశీ వ్యవహారాల శాఖలో అప్పీల్ చేశారు. ఓ వైపు ఈ తతంగం జరుగుతుండగా నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని తెరపైకి తెచ్చారు పోలీసులు.నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు అమెరికాలో అక్రమ వలసదారులుగా నివాసం ఉన్నారు. తమను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని మూడు నెలల కిందట ప్రభాకర్ రావు అమెరికా ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ అంశం అక్కడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందిమంగళవారం నుంచి అమెరికాలో ట్రంప్ సర్కార్ అధికారంలోకి రానుంది. ఈ నేపథ్యంలో నిందితులు అప్పగింత సునాయాశమవుతుందని ఆలోచన చేస్తున్నారు పోలీసులు. ఈ వ్యవహారం వీలైనంత త్వరగా జరిగితే, నిందితులు చిక్కడం ఖాయమని అంటున్నారు. వాళ్లు వస్తే.. తెరవెనుక సూత్రధారులు ఎవరన్నది తేలిపోనుంది. ఆపై కేసుకు ఓ ముగింపు రానుంది.

# గ్రామ సభలను నిర్వహించాలి.

-గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, జిల్లాలోని ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు పంచాయతీ సెక్రెటరీలతో వేబిక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల పై ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభ నిర్వహణ గురించి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలకు జనవరి 26న ప్రారంభించిన నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా సమయపాలన పాటిస్తూ సభలు నిర్వహించాలని ఎక్కడా ప్రజలకు అసౌకర్యంగా ఉండకూడదని అధికారులు అందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలని గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్లు నందు వ్రాయాలని తెలిపారు. గ్రామ సభలకు ఉత్రుత ప్రచారం చేపట్టాలని ఒక రోజు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామసభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వివరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాణ పత్రాలను సురక్షితంగా ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ తెలిపారుడేటా ఎంట్రీ కార్యక్రమం జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభించాలని, రేపు జిల్లాలో 142 గ్రామపంచాయతీలలో , ఐదు మున్సిపాలిటీలలోని 36 వార్డులలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వెబేక్స్ వీడియో కాన్ఫరెన్స్లో డి ఆర్ డి ఓ , సీఈఓ వి వి అప్పారావు , డిపిఓ నారాయణరెడ్డి, డి సి ఎస్ ఓ రాజేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కారం లేని జీవితం వ్యర్థం..!



**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి "జూపల్లి కృష్ణారావు"**
**షాద్ నగర్ ఎమ్మెల్యే విలపల్లి శంకర్ ఆధ్వర్యంలో**
**ఘనంగా గ్రంథాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**

షాద్ నగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : సంస్కారం లేని జీవితం వ్యర్థమని, సమాజంలో చదువుకోకపోతే వినాశనం తప్పదని, గ్రంథాలయాలతో సమాజంలో నూతన మార్పు తీసుకురావచ్చుని దానికి విద్య ఎంతో అవసరమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి "జూపల్లి కృష్ణారావు" స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ కే మదన్మోహన్ రెడ్డి తదితర పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. సమాజంలో ఎన్నో అవలక్షణాలు దుర్మార్గాలు నిత్యం చోటుచేసుకుంటున్న సమాచారాన్ని మీడియా ద్వారా తెలుసుకుంటున్నామని ఇది అత్యంత బాధాకరమని అన్నారు. దీనికి అన్నింటికీ కారణం చదువు లేకపోవడమే అని అన్నారు. విద్య వ్యాప్తి చెందితే సమాజం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకే తాను తన నియోజకవర్గంలో విద్యా వైద్యానికి 80% నిధులను కేటాయిస్తానని ఆ తర్వాతే మిగతా పనులను చూస్తానని స్పష్టం చేశారు. సంస్కారం లేని జీవితం విద్య రెండు వ్యర్థమని అన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పించాలని సమాజానికి సూచించారు. సంస్కారం లేకుండా సమాజంలో సంస్కృతి సంప్రదాయాలు నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. దీనికి ఫలితమే మనం రోజు మీడియాలో జరిగే దుర్మార్గాలు చదువుతున్నామని అన్నారు. వాట్సప్ ఫేస్బుక్ పలు సామాజిక మాధ్యమాలలో నిత్యం మంచి కన్నా చెడే ఎక్కువ ప్రభావితం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో వేగవంతంగా మార్పు రావాలంటే విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలు వెలిసేలా చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలైజేషన్ చేయడం గొప్ప పరిణామం దానికి ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. షాద్ నగర్ గ్రంథాలయానికి తన శాఖ తరపున 5 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ధైర్యవంతులు, సాహసశీలులు, పోరాటయోధులు, స్వతంత్ర సమరయోధులు, ఉద్యమకారుల చరిత్ర గురించి తెలిసే పుస్తకాలు సమాజంలో ఎక్కువగా రావాలని వాటిని చదవాలని సూచించారు. సమాజంలో చిన్న చిన్న విషయాలకు యువత అఘాయిత్యాలకు పాల్పడుతుందని గుర్తు చేశారు. దీనివల్ల చదువుల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకోవడం ప్రేమ వికటిస్తే చౌకు పాల్పడడం, లేదా చంపడం లాంటి అవ లక్షణాలు సమాజంలో కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లు ఖర్చుపెట్టి మహాను భావుల విగ్రహాలు పెడుతున్నామని కానీ వారి ఆశయాలను మాత్రం పాటించడం లేదని విచారం వ్యక్తం చేశారు. సమాజంలో జీవన విధానం ప్రస్తుతం ధ్వంసం అవుతుందని దీని నుండి బయటపడాల్సిన అవసరం ఉందన్నారు.

# మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధన లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి ల ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ లో ప్రత్యేక బ్యాకింగ్ సేవలు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఉద్యోగులు, ప్రజల కొరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా బ్యాంకింగ్ సేవలు ప్రారంభించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్ బి ఐ ఇంటెన్సివ్ బ్రాంచ్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాష్ లావాదేవీలు అలాగే సాయంత్రం 6 గంటల వరకు క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు, ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ట్రెజరి ద్వారా జరిగే ప్రభుత్వ లావాదేవీలు ఈ బ్యాంక్ ద్వారా జరపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజనల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్, యల్ డి యమ్ బాపూజీ, బ్యాంక్ మేనేజర్ అఖిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ంటుంది. దీని ప్రకారం పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతులకు ప్రమోట్ చేస్తారు. నో డిటెన్షన్ విధానం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగింది. డ్రాపౌట్ రేటు తగ్గి, ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చే విద్యార్థినుల సంఖ్య పెరిగింది. పిల్లల్లో పరీక్షల పట్ల భయం పోయింది. కానీ, విద్యార్థులు వివిధ తరగతులకు తగ్గట్టుగా సామర్థ్యం సాధించడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్), అసెర్ నివేదికలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల్లో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన.నూతన విధానం ప్రకారం 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించనివారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. కానీ, 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినిని బడిలో నుంచి తొలగించకూడదని గెజిట్‌లో కేంద్రప్రభుత్వం పేర్కొన్నది. అయితే, డిటెన్షన్ విధానం తిరోగమన చర్య అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకూ దూరమయ్యే అవకాశం ఉన్నదని వారు విమర్శిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశముంది. ఫెయిలైన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మళ్లీ అదే తరగతి చదవాల్సిరావడం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. తద్వారా బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉన్నది. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతున్నది. విద్యను సార్వత్రికం చేయడంలో ఈ చట్టం విజయవంతమైందని చెప్పవచ్చు. నేడు మెజారిటీ విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఈ విషయాన్ని అసర్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యా నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా మొదట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 16 ప్రకారం నో- డిటెన్షన్ విధానం ఉండేది.ఈ సెక్షన్ రెండు కీలకమైన నిబంధనలను నిర్దేశిస్తుంది. మొదటిది, ప్రాథమిక విద్యను పొందుతున్న ఏ పిల్లవాడినీ పాఠశాలనుంచి బహిష్కరించకూడదు. రెండవది, ఏ తరగతిలోనూ పిల్లలను నిలుపుదల చేయకూడదు. అనగా 8వ తరగతి వరకు విద్యార్థులను నిర్బంధించకుండా పైతరగతులకు అనుమతించాలి. పిల్లలు ప్రతి తరగతిలో ఫెయిల్ అవుతానేమో అనే భయంలేకుండా కనీస అభ్యసనస్థాయి పొందేలా చేయడం, తద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించడం సెక్షన్ 16 ప్రధాన ఉద్దేశం. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం, డ్రాపౌట్లను తగ్గించడం కోసం నో -డిటెన్షన్ విధానం ఒక సదుద్దేశంతో తీసుకురావడం జరిగింది. అయితే, దీని అమలు తీరు పలు విమర్శలను ఎదుర్కొంది. ఈ విధానం పిల్లల- స్నేహపూర్వక విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ విద్య నాణ్యత, జవాబుదారీతనంపై ప్రభావం చూపింది. ప్రాథమిక విద్యపై ఇటీవల కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసింది. ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పాసైనా, ఫెయిలైనా హాజరు శాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పైతరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థి ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్ళీ పరీక్షపెడతారు.ఒకవేళ అందులోనూ ఫెయిలైతే వారు 5, 8 తరగతులను మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఫెయిలైన విద్యార్థుల జాబితాను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది.మరోవైపు కేంద్రం నిర్ణయించినట్లు 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్లు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందున ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.ఇప్పటికే ఢిల్లీ సహా 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. డిటెన్షన్ విధానం తెలంగాణలో అమలుపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం విద్యా కమిషన్ నియమించినది. ఇది విద్యా వ్యవస్థలో నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం 9వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమలవుతోంది.పరీక్షల్లో పాసైనా.. కాకున్నా పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్రం నూతన విద్యా విధానం 2020 తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు నూతన విద్యావిధానం అమలు దిశగా ముందుకుపోతున్నాయి. ఈ విధానంలో కూడా లోపాలు ఉన్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో కీలక మార్పులు చేయాల్సిన అవసరమైతే ఉంది. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం, నో డిటెన్షన్ విధానంపై విద్యాహక్కు చట్టంలో చేసిన సవరణలు సమీక్షించాలి. ప్రాథమిక స్థాయిలో నో డిటెన్షన్ విధానం రద్దువలన విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. కావున, దీనిపై పునఃసమీక్షించి 8వ తరగతి నుంచి అమలుచేస్తే బాగుంటుంది

మందమర్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : సింగరేణి సంస్థలోని కోల్‌బెల్ట్ వ్యాప్తంగా అధికారులకు కాంట్రాక్టు పద్ధతి ద్వారా వాహనాలను రెంట్ కు తీసుకొని నడిపిస్తారు. అయితే ఇందులో 12 మరియు 24 గంటల చొప్పున వాహనాలను టెండర్ ప్రాతిపదికన పిలుస్తారు. పన్నెండు గంటల వాహనానికి ఒక్క డ్రైవర్ చొప్పున ఇరవై నాలుగు గంటల వాహనానికి ముగ్గురు డ్రైవర్ల చొప్పున విధులు నిర్వహిస్తారు. ప్రతీ ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ మరియు మెడికల్ మరియు విటిసి సర్టిఫికెట్ కలిగి ఉండాలి.కాగా ఈ వాహనాలకు వచ్చే బిల్లు నుండి కాంట్రాక్టర్ ఆ డ్రైవర్ల యొక్క సిఎంపీఎఫ్ కట్ చేసుకొని డ్రైవర్లు వేతనాలను చెల్లిస్తారు. ఇక్కడి వరకు బానే ఉంది కానీ గత కొన్ని సంవత్సరాలుగా మందమర్రి ఏరియా లోని వర్క్ షాప్ లోని అధికారికి నడిచే వాహనానికి ఒక్క డ్రైవర్ మాత్రమే ఉండటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆ మిగితా ఇద్దరు డ్రైవర్ల సీఎంపీఎఫ్ ఏమౌతుంది అసలు ముగ్గురు డ్రైవర్లు లేకుండా అధికారులు బిల్లులపై ఎలా సంతకాలు చేస్తున్నారు. కాంట్రాక్టర్లకు అధికారులకు ఏమైన లోగుట్టు ఒప్పందాలు ఉన్నాయా అని కోల్ బెల్ట్ వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

## మణుగూరు గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహం ప్రహరీ గోడ, మురుగునీటి సమస్యలు పరిష్కరించాలి

**ఐటీడీఏ పిఓ బి రాహుల్ గారికి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 మణుగూరు గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహం ప్రహరీ గోడ, మురుగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఐటీడీఏ పిఓ బి. రాహుల్ కి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.మణుగూరు గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం ప్రహరీ గోడ అసంపూర్తిగా నిలిచిపోయింది అదేవిధంగా మురుగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విపరీతమైన దోమలతో తీవ్ర అనారోగ్యాలకు కూడా గురవుతున్నారని ఆయన తెలిపారు. దయచేసి వెంటనే అధికారులు స్పందించి హాస్టల్ చుట్టూ అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రహరీ గోడ ను కూడా పూర్తి చేయాలని వసతి గృహంలో మురుగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.



## జగిత్యాల ప్రభుత్వ దవాఖానాలో అమానవీయ సంఘటన

**చావు బతుకుల్లో ఉన్న వ్యక్తిని పట్టించుకోని వైద్యులు**

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : జగిత్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానాలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. ప్రాణం పోయాల్సిన వైద్యులే పట్టనట్లుగా వ్యవహరించారు. బెడ్ పై నుంచి కిందపడి ఓ రోగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా.. ఎంతమందిని పిలిచినా ఎవరు స్పందించలేదు. గంటకు పైగా భూమయ్య బెడ్ కిందే పడిపోయి నరకయాతన అనుభవించాడు. నేను చచ్చిపోతున్న పట్టించుకోవాలని రోదించినా దవాఖాన సిబ్బందిలోని ఏ ఒక్కరి హృదయాన్ని కదిలించలేక పోయింది. ఆయన ఆర్తనాదం అరణ్య రోదనగానే మిగిలిపోయింది. కాగా, బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన ప్రభుత్వ దవాఖానులు నేడు పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న మరియు మహిళా ఇన్చార్జెస్ స్నేహలత అన్నారు.సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ ... ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ సుభద్ర మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పై దాడి చేయడం అమానుషం



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఉపాధ్యాయుడిపై దాడి చేయడం సమావేశం అని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్ అసోసియేట్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయునిపై దాడికి నిరసనగా సోమవారం కమాన్ పూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై గత నెల 23న కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడిన ఘటనను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి ఆ దాడిని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు టిఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ విజయకు మార్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేరుగు రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్ సభ్యులు రజనీ వందన , లక్ష్మీనారాయణ, సతీష్, రాజేశ్వరరావు, నఫీజులా ఖాన్, ఈశ్వరయ్య, నంబయ్య, రజిత కుమారి, సరళ, రేణుక తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామసభలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : గ్రామసభలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో 21వ తేదీ మంగళవారం జరుగనున్న గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్న సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ఈ నెల 26 న శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, నూతన రేషక్ కార్డులు జారీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు క్షేత్రస్థాయి విచారణ చేశారన్నారు. అట్టి జాభితాను గ్రామ సభలలో ఫైనల్ చేయనున్నామని తెలిపారు.ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృతమెన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు త్రాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో మండల, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారు లు పాల్గొనాలని సూచించారు. విధులు నికేటాయించి న సిబ్బంది, అధికారులు తప్పని సరిగా గ్రామసభల్లో పాల్గొనాలని ఎలాంటి. మినహాయింపు లేదని ఆయన స్పష్టంగా చేశారు. అత్యవసర పరిస్థితిలో తన అనుమతి తీసుకోవాలని, గ్రామ సభలకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలు నిర్వహణలోపక్కాగామినిట్స్ నమోదు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. అంతకు ముందు రాఘవరెడ్డి పేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు. నమోదులు పరిశీలించి, వంగా మల్లయ్య ఇచ్చిన సమాచారం వాస్తవమా కాదా మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సోమవారం హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిశారు.మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వివిధ అంశాలపై చర్చించి నర్సంపేట నియోజకవర్గం కి సంబంధించిన పలు విషయాలపై మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిసింది.

## కొమరవెల్లి లో పటిష్ట బందోబస్తు

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం చిన్న పట్నం, చిన్న అగ్నిగుండాలు జరిగే తోట బావి వద్ద ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సిసిఎస్ ఎసిపి యాదగిరి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ను పరివేక్షించారు. మరియు బందోబస్తు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. చిన్న పట్నం చిన్న అగ్నిగుండాలకు వచ్చే భక్తులు కూడా పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతంగా పండుగలు జరుపుకొని వెళ్లాలని సూచించారు. టెంపుల్ చుట్టూ ఆవరణము తోట బావి పదింతర ప్రాంతాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని 24చీ7 సీసీ కెమెరాలు మానిటర్ చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



**'బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనది' అంటారు అబ్రహాం లింకన్. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సాధనం. ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తిమంతమైన ఆయుధం. ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం (ఆర్టికల్ 326) మనకు కల్పించినదీ ఓటు హక్కు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగని ఓటు నిజమైన ప్రజాస్వామ్యాన్నిస్తుంది. ఓటుకు కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం తగదు. ఇంతటి మహోన్నతమైన ఓటు ఎందుకు నిరుపయోగమవుతోంది? ఈ అవగాహనే ప్రజల్లో, ముఖ్యంగా యువతలో కలిగించాలనేది 'జాతీయ ఓటర్ల దినోత్సవం' ఉద్దేశ్యం.**
**ఓటు విలువ తెలియజేసి, వారి హక్కును సద్వినియోగపరుచుకునే అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం.**

'యువ ఓటర్ల సాధికారత, భవిష్యత్తు' పై దృష్టి పెట్టాలి అనేది ఈ సంవత్సరం థీమ్. యువత వారి ఓటు విలువను అర్థంచేసుకుని గుర్తించాలని.. వారి ఓటు వినియోగించుకోవటంలో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించేందుకు ప్రోత్సహించాలనేది ఈ థీమ్ ఉద్దేశ్యం.

మొట్టమొదట మన దేశంలో 2011 జనవరి 25న ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నాం. అసలు ఓటు అంటే ఏమిటి.. ఎందుకు వెయ్యాలి.. దానివలన ఉపయోగమేమిటి అనే విషయాలు ఎంతమందికి తెలుసు? 'ఓటు విలువనూ తెలుసుకోండయ్యా / పూట తిండికీ లొంగవద్దయ్యా' లాంటి పాటలు విని ఆనందిస్తామే కానీ ఆచరిస్తున్నామా..? కనీసంగా ఆలోచిస్తున్నామా? మన అలసత్వం వల్లనే ప్రజాస్వామిక విలువలు దిగజారిపోతున్నాయన్నది నిజం. కొన్ని దశాబ్దాలుగా ఓటు అమ్మకపు సరకుగా మారిపోయింది. లాంఛన ప్రాయంగా మొదలైన అవినీతి.. లంచాల రూపుదాల్చింది. గుట్టుచప్పుడు కాకుండా గూట్లో పెట్టి వెళ్ళే స్థాయి నుంచి, ఓటుకింత అని లెక్కగట్టి బహిరంగంగా ఓటరు చేతికి ఇచ్చే స్థాయికి దిగజారింది.

**నిర్మాణంలో నిర్దిష్టత..:** ఓటు శక్తిమంతమైనదని చెప్పుకోవడమే కానీ సామాన్యునికి దాని లోతుపాతుల అవగాహన లేదు. దాంతో ఎన్నికల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్స్ వేసేటప్పుడే సెక్యూరిటీ డిపాజిట్ పే చేస్తారు. అప్పుడే అభ్యర్థి ఆదాయం, ఆస్తులు, అప్పులు, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్, క్రిమినల్ కేసుల వివరాలతో కూడిన అఫిడవిట్ కూడా సబ్మిట్ చేయాలి. ఈ వివరాలన్నీ ప్రజలకు తెలిసేలా పబ్లిక్ డొమైన్స్‌లో ఉంచాలి. ఇవన్నీ తెలిసినప్పుడే వివేకంతో సరైన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది ప్రజలకు. ఒకవేళ ప్రతి ఒక్కరికీ అలా తెలుసుకునే సౌలభ్యం లేకపోతే https://affidavit.eci.gov.in అనే వెబ్‌సైట్‌లో వారి వివరాలు చూడవచ్చు. నేటి పరిస్థితుల్లో ఈ నిబంధనలన్నీ సరిగా అమలు జరిగేలా యువత నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**డెమోక్రసీ ఇన్ యాక్షన్..:** ఓటు వేశామంటే అధికారికంగా చట్టబద్ధమైన మన పనులు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికైన వారికి ఉందని మనం గ్రహించాలి. ఎవరి ఓటు వారి వాయిస్ కావాలి. అది ధీటుగా ఉండాలేగానీ మొరటుగా ఉండకూడదు. కానీ రానురాను ఇంగితం మరచి.. గద్దెనెక్కించిన ప్రజల బాధలను విడిచి.. ఒకరి మీద ఒకరు అసభ్యకరంగా దూషించుకుంటున్న అప్రజాస్వామ్యాన్ని ప్రతిసారీ చూస్తున్నాం. బ్యాలెట్ బాక్సుల సమయంలో బలమైన వర్గం వచ్చి ప్రజలపై దౌర్జన్యం చేసి, వారికి అనుకూలమైన పార్టీకి ఓటు వేసేవారు. వీటిని అధిగమించాలనే ఉద్దేశ్యంతోనే 1982లో ఇవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్)లు, వివిపాట్‌లు ప్రవేశించాయి. ఇవిఎం ఓట్లను స్టోర్ చేసి, లెక్కిస్తుంది. ఓటును సరిగా వేశామా లేదా అని మనం నిర్ధారించుకునేందుకు వివిపాట్ (ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) లు సహకరిస్తాయి.

**ఏది కూడదో అవే చేతలు..:** ఇంత పకడ్బందీగా ఉన్న ఎన్నికల నిర్మాణం అమలులో భ్రమలే మిగిలాయి. ఏది కూడదో అవన్నీ సజావుగా జరిగిపోతున్నాయి. వాస్తవానికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు (అప్పటికి అధికారంలో ఉన్నవారు కూడా) ప్రభుత్వ వాహనాలు, వస్తువులు ఉపయోగించకూడదు. ప్రభుత్వ ఖర్చుతో ప్రకటనలు, ప్రచారాలు చేయకూడదు. ఎలక్షన్ కోడ్ రిలీజ్ అయిన తర్వాత పథకాలు, ప్రాజెక్టులను ప్రకటించకూడదు. ఆర్థికపరమైన తాయిలాలు ఇవ్వకూడదు. అతిక్రమించిన వారికి ఎలక్షన్ కమిషన్ షోకాజ్ నోటీసులు ఇవ్వటం, తొలగించటం లాంటివి చేసే అవకాశం

సంక్షేమాల సంక్షోభాన్ని తిప్పికొట్టాలి! అంతేకాదు మన అభిప్రాయాలు సోషల్‌మీడియాలో పోస్టుల రూపంలోనే కాక ఎలక్షన్ కమిషన్ తీసుకొచ్చిన 'సీ విజిల్' యాప్ ద్వారానూ పరిష్కరించుకోవచ్చు. అభ్యర్థి నియమాన్ని ఉల్లంఘించినప్పుడు పౌరులు ఎవరైనా సరే ఫొటోగానీ, వీడియోగానీ తీసి ఈ యాప్ ద్వారా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగానే ఉంటాయి.

**సద్వినియోగ పరుచుకుందాం..:** ఓటు వేసే రోజు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సెలవు ప్రకటిస్తాయి. ఓటు వేయడం మనందరి బాధ్యత. ఎన్నికల సంఘం 85 ఏళ్ళ కన్నా ఎక్కువ వయసున్న వారికి, వికలాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించింది. దీనికోసం ఫారమ్ 12డి ని పూర్తి చేసి, ఎన్నికల సంఘానికి సబ్మిట్ చేయాలి. పోలింగ్ ఆఫీసర్, పోలీస్, ఫొటోగ్రాఫర్, ఇద్దరు అధికారుల టీమ్ ఇంటికి వచ్చి, ఓటు వేయించి డాక్యుమెంటేషన్ పూర్తిచేయాల్సి ఉంటుంది. విధి నిర్వహణ సరిగా లేకనే అనేకచోట్ల పెద్దవారిని యువకులు, పోలీసులు చేతులపై మోసుకెళ్ళటం చూస్తున్నాం.

**వేలిమీది చుక్క.. వేగుచుక్క..:** ఓటు వేసేటప్పుడు బ్యాలెట్ బాక్స్ దగ్గరకు వెళ్ళే ముందు ఓటరు ఎడమ చేతి చూపుడు వేలిపై ఇండెలిబుల్ ఇంకుతో గుర్తుపెడతారు. వెండి నైట్రేట్‌తో తయారైన ఇంకు అది. దాదాపు రెండు రోజుల వరకు చెరగదు. ఓటు ఒక్కసారి మాత్రమే వేయాలనేందుకు ఇండికేషన్ ఈ చూపుడు వేలిపై సూచిక. ఓటును దుర్వినియోగపరిచేవారిని గుర్తించేందుకే ఆ ఇండెక్స్ ఇండికేషన్. అందరం మన ఓటును సరిగా వినియోగించుకుందాం.

**ఇసి వైఖరి..!:** మన దేశం గణతంత్ర దేశంగా మారడానికి ఒక్కరోజు ముందు అంటే 1950, జనవరి 25న (ఎలక్షన్ కమిషన్) ఎన్నికల సంఘం ఏర్పాటైంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం ఏర్పడిందే ఇసి. ఇది ప్రభుత్వ నియంత్రణకు లోబడాల్సిన అవసరం లేని స్వతంత్ర వ్యవస్థ. నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత కమిషనుకుంది. కేంద్ర, రాష్ట్ర పరిధుల్లో పార్లమెంటు, అసెంబ్లీ, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు కమిషనే నిర్వహిస్తుంది. మున్సిపాలిటీ, జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. దేశంలో 543 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక ఎంపి, రాష్ట్రంలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గాలకి ఒక్కో ఎంఎల్‌ఏ ప్రజల చేత ఎన్నుకోబడతారు. చదువురాని వాళ్ళు కూడా గుర్తుపట్టేందుకు వీలుగా ప్రతిపార్టీకి ఎన్నికల గుర్తులు కేటాయిస్తారు. మొదట ఓటరు వయోపరిమితి 21 సంవత్సరాలుండేది. దీనిని 1989లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 ఏళ్లకు తగ్గించారు. ఎన్నికల నిర్వహణ అప్పట్లో బ్యాలెట్ బాక్సుల ద్వారా.. ప్రస్తుతం ఇవిఎంల ద్వారా జరుగుతోంది. అయితే ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నికల ప్రక్రియలో అనేక సామాజిక, సాంకేతిక మార్పులు చోటు చేసుకున్నాయి. బ్యాలెట్ బాక్సుల ఓటింగ్ నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల దశ కొనసాగుతోంది.

జిల్లాలో చిరుత పులి కలకలం సృష్టిస్తోంది. ఓ బర్రెపై చిరుత దాడి చేసి చంపింది. చిరుత సంచారంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గంభీరావుపేట మండల పరిధిలోని ముస్తాఫానగర్ గ్రామ శివారులో రాసమల్ల రాజు అనే రైతుకు వ్యవసాయ పొలం ఉంది. అయితే పొలంలోనే పశువుల కోసం ఓ షెడ్‌ను నిర్మించాడు. అందులో బర్రెను కట్టేసి ఆదివారం రాత్రి ఇంటికి వచ్చాడు. ఇక సోమవారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి చూడగా, బర్రె రక్తపు మడుగులో పడి ఉంది. ఆందోళనకు గురైన రాజు.. గ్రామస్తులను అప్రమత్తం చేశాడు. ఇక అతని పొలంలో పులి పాదముద్రలను గుర్తించారు. దీంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి పాదముద్రలను అధికారులు నిర్ధారించారు. అనంతరం రైతులను, స్థానికులను అధికారులు అప్రమత్తం చేశారు. చిరుత కదలికలపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు ఏరియా జి.ఎం. వి.కృష్ణయ్య అధికారులకు సూచించారు. జి.ఎం చాంబర్ నందు సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 26న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రన్స్, గోల్డ్ స్టేడియం, 24 ఏరియా నందు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలు ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, డీజీఎం నాగరాజు నాయక్, ప్రాజెక్ట్ అధికారి కృష్ణమోహన్, డీజీఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి వెంకటేశం, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, అంజి రెడ్డి, కే.రామదాసు, మధు బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత ...



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయం లో జిల్లా సంక్షేమ అధికారి .. పి. వేణు గోపాల్ గారి ఆధ్యర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమని గ్రామంలోని వివో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వంఅమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళ ల కోసం పని చేసే సఖి (181) సెంటర్ యొక్క సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమాన త్వం ,టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు , ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు పథకాలు మరియు ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో - ఎంపీడీవో అల్లం పూర్ణ చంద్ర రావు, ఏపీ - శ కొమురయ్య వివో ఏ. సి హెచ్ లావణ్య , కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కాలిఫోర్నియా కార్చిచ్చు ఘాటైన కవురు వాసన



కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన%ొ% కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు.. చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈ కార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది.

ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదం బూడిద కుప్పగా మార్చింది. ఈ దృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్.. 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండల దగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/ శీతాకాలపు పట్టులో, అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలు కాలిపోయాయి, హృదయాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏ ఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో...

ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. గడ్డి, ఇతర మొక్క జాతులు కాలిపోతున్నాయి. మరోవైపు మనుషుల ఆరోగ్యంపైనా కార్చిచ్చు తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగ అస్థిరమైన కర్బన సమ్మేళనాలు, ఓజోన్, విష వాయువులు, సూక్ష్మజీవులు కలిసి వుంటాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు ఆస్తమాను కలిగించవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పొడి నేలల్లో ఉండే కోక్సిడియోయిడ్స్ ఇమ్మిటిస్, కోక్సిడియోయిడ్స్ పోసాడాసి వంటి బ్యాక్టీరియా%ొ% దుమ్ము, పొగతో మనుషుల్లోకి చొరబడతాయి. ఇవి జ్వరం, ఫ్లూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని కాలిఫోర్నియాలో వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బందిపై జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది. ఈ కార్చిచ్చులను నిలువరించాలంటే%ొ% పర్యావరణ మార్పులకు కారణమౌతోన్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. వాతావరణ మార్పులను నిలువరించేందుకు, పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. కార్చిచ్చుల వల్ల నాశనమైన అడవులను పునరుద్ధరించడంపై దృష్టి సారించాలి.

అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నారు. సుబియాంటో జనవరి 25, 26 తేదీలలో భారతదేశంలో ఉంటారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవంసం దర్భంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫట్టా అల్-సిసి భారతదేశాన్ని సందర్శిం చారు. భారతదేశంలో జనవరి 26 సందర్భంగా ముఖ్య అతిథిని ఆహ్వానించే సంప్రదాయం 1950 నుండి ప్రారంభమైంది. ఈ సంవ త్సరం ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోభారత పర్యటన అనేక విధాలుగా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. అటువంటి పరిస్థితిలో.. భారతదేశం ముఖ్య అతిథిని ఎలా ఎంచుకుంటుంది.. సుబియాంటో భారత పర్యటనను ఎందుకు ప్రత్యేకంగా పరిగణిస్తారు అనేది ప్రతి ఒక్కరి మదిలో మెదిలే ప్రశ్న. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఎంపికచేయడం భారతప్రభుత్వానికిఎంతో ప్రాముఖ్య మైన అంశం. ఇది ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో.. అంతర్జాతీయ సంబంధాల్లో కీలక పాత్ర పోషించడంలో సహాయపడు తుంది. ఈ ప్రక్రియలో ప్రధానంగా పలు అంశాలను పరిశీలిస్తారు.

ద్వైపాక్షిక సంబంధాలు: ఒక దేశంతో భారతదేశానికి ఉన్న రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రక్షణ, సాంస్కృతిక సంబంధాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఉదాహరణకు.. ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉండడం లేదా రెండు దేశాల మధ్య సాంప్రదాయ బంధం ఉండటం. గ్లోబల్ స్థితి: అతిథి దేశం ప్రపంచ రాజకీయాల్లో లేదా ఆర్థిక వ్యవస్థలో ప్రాముఖ్యమైన దేశమై ఉంటే ఆ దేశ నాయకుడిని ఆహ్వానించడం ద్వారా భారతదేశం తమ వ్యూహాత్మక అవశ్యకతలను ముందుకు తీసుకెళ్తుంది. ప్రధానమంత్రి, రాష్ట్రపతి చర్చలు: ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి, రాష్ట్రపతి చర్చించిన తర్వాత అతిథి ఎంపిక జరుగుతుంది. ఇది మంత్రివర్గంలోని ఇతర సభ్యులతో కూడిన చర్చల అనంతరం నిర్ధారించబడుతుంది. అంతర్జాతీయ సంబంధాల ప్రభావం: గణతంత్ర దినోత్సవ వేడుకల నిమిత్తం ముఖ్య అతిథిని ఆహ్వానించడం ద్వారా సంబంధిత దేశంతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, ఆయన గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అందులో ఉపరాష్ట్రపతి, విదేశాంగ మంత్రితో సహా అనేక మంది ప్రముఖులు ఆయనను కలుస్తారు. ఈ కారణంగానే ముఖ్య అతిథికి ఇచ్చే గౌరవం అనేక విధాలుగా చాలా ప్రత్యేకమైనది. ఏ ప్రపంచ నాయకుడికీ దీన్ని ఇలా సాధించే అవకాశం రాదు. సుదీర్ఘ ప్రక్రియ తర్వాత ముఖ్య అతిథి పేరు నిర్ణయించబడుతుంది. ఇండోనేషియా అధ్యక్షుడు ఎందుకంటే .. ఇండోనేషియా దక్షిణ ఆసియాలో ఉన్న ప్రముఖ దేశం, భారతదేశానికి ప్రధాన వ్యాపార భాగస్వామి. రెండు దేశాల మధ్య సాంస్కృతిక, వ్యాపార సంబంధాలు 2,000 ఏళ్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇండోనేషియా సముద్ర మార్గాలలో అత్యంత వ్యూహాత్మకమైన స్థానం కలిగి ఉంది. రెండూ దేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, వాణిజ్యం, వ్యూహాత్మక కూటములను బలోపేతం చేసుకునే దిశగా ఉన్నందున, ఈ ఆహ్వానం వ్యూహాత్మకంగా కూడా ఎంతో ప్రాముఖ్యమైనది. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఆహ్వానించడం కేవలం సాంప్రదాయ ప్రక్రియ మాత్రమే కాదు, దేశాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేసేందుకు కీలక ఉదాహరణ కూడా.

## సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా గడ్డం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా గడ్డం శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కే. లక్ష్మీ కిరణ్ పదవి బాధ్యతలు గడ్డం శ్రీనివాస్ రెడ్డికి భాగించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కమిటీ ముక్క భాస్కర్, బొమ్మ రాతి సాయి కృష , సందీప్, మూల లక్ష్మీ, విద్యాసాగర్ రాజు, సెమియోద్దీన్, మంగీ రవి, నాగుల సతీష్, మార్కు రాజు మరియు పీసీసీ కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ కార్పొరేటర్లు మాజీ మాజీ కార్పొరేటర్లు బ్యాంక్ సీనియర్ సభ్యులు పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం విలాస్ రెడ్డికి తమ అభినందనలు తెలియజేశారు.

ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు

గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిరంతర ప్రక్రియ

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : మున్సిపల్ కార్యాలయంలో అన్ని వార్డు ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బందితో కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయ నున్న నేపథ్యంలో పెద్దపల్లి మున్సిపల్ సిబ్బంది గత వారం రోజుల నుండి అన్ని వార్డులో కౌన్సిలర్ల సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చిన నివేదికల ప్రకారం సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అలాగే సమగ్ర సర్వే ద్వార 884, మీ సేవల ద్వారా 1675 అప్లికేషన్ దరఖాస్తులు కూడా రావడం జరిగిందని ఈ నివేదికలను వార్డుల వారిగా వార్డు సభ నిర్వహించి వార్డు కౌన్సిలర్, ప్రజల సమక్షంలో వారి ముందు ఉంచడం జరుగుతుందని తెలిపారు. అందులో అప్లికేషన్ చేసుకున్న వారి పేర్లు వార్డు సభలో రానట్లయితే ఆందోళన చెందవల్సిన అవసరం లేదని వారు వార్డు సభలో మున్సిపల్ సిబ్బందికి గాని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఎవరి మాటలు నమ్మవద్దని అన్నారు. వార్డు సభలు ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 ఉదయం వార్డులు 1, 7, 13, 19, 25, 31, మధ్యాహ్నం 2, 8, 14, 20, 26, 32, 22న ఉదయం వార్డులు 3, 9, 15, 21, 27, 33, మధ్యాహ్నం 4,10, 16, 22, 28, 34, 23 ఉదయం వార్డులు 5,11,17,23,29,35, మధ్యాహ్నం 6,12,18, 24, 30, 36 వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : మంథని పట్టణంలోని పవర్ హౌస్ కాలనీ లో చింతపట్ల బుచ్చయ్య దశ దిన కర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. బుచ్చయ్య చిత్రపటానికి ఆయన పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# వేడెక్కిన ఉత్తర తెలంగాణ రాజకీయాలు

అదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఉత్తర తెలంగాణలో త్వరలో పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థుల ఖరారుపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. ఉత్తర తెలంగాణలో విజయంపై బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ హీటెక్కుతుంది. బీజేపీ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలా? వద్దా అని మల్లగుల్లాలు పడుతుంది. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చితో ముగుస్తుంది. అయితే మార్చిలోగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. బీజేపీ అభ్యర్థుల ప్రకటనతో కమలనాథులతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ లో కదలిక మొదలై ఎన్నికల రాజకీయంపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ ల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. గత కొంతకాలంగా సుదీర్ఘ కసరత్తు చేస్తూ వచ్చిన బీజేపీ నాయకత్వం ఎట్టకేలకు అభ్యర్థిత్వాలను ప్రకటించింది. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నేత అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యాసంస్థ అధినేత మల్క కొమురయ్య అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. పండుగ ముందే అభ్యర్థులను ఖరారు చేసి పార్టీ శ్రేణుల్లో జోష్ ను నింపే ప్రయత్నం చేసింది. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో రెండు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇక్కడ అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో బీజేపీకి గట్టి పట్టు ఉండటం.. పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటం తమకు కలిసివస్తుందని బీజేపీ భావిస్తున్నది. ఈ క్రమంలోనూ వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసింది. రెడ్డి సామాజికవర్గం నుంచి ఒకరికి... బీసీ సామాజికవర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించడం ద్వారా సమతూకం పాటించేలా బీజేపీ నిర్ణయం తీసుకున్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2019 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ పట్టును పెంచుకుంటూ వస్తుంది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ లోక్ సభ నియోజకవర్గాల్లో ప్రస్తుతం బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుంది. బీజేపీ ఎమ్మెల్యే స్థానాలు కూడా అధికంగా ఈ ప్రాంతంలో ఉండటం తమకు అనుకూలమని బీజేపీ అంచనా వేస్తూ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి వ్యవహరించి ప్రకటన చేసిందని తెలుస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మెదక్ జిల్లా సీనియర్ నేత సి. అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మెదక్ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందిన అంజిరెడ్డి వ్యాపారవేత్త, ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా పని చేశారు. అంజిరెడ్డి సతీమణి శ్రీమతి గోదావరి ప్రస్తుతం బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అంజిరెడ్డి గత దశాబ్దాలుగా ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పేదలకు విద్యావకాశాలను పెంపొందించడంతో పాటు గ్రామాల్లో తాగునీటిని అందించడానికి తన ట్రస్ట్ ద్వారా అంజిరెడ్డి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సుపరిచితులైన అంజిరెడ్డి అభ్యర్థిత్వం ఖరారు తమకు కలిసి వస్తుందనే ఆలోచనతోనే బీజేపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నేత రఘునాథరావు, కరీంనగర్ జిల్లా సీనియర్ నేత పొల్సాని సుగుణాకర్ రావు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే విషయంలో పార్టీ నాయకత్వం అన్ని కోణాల్లో ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిత్వం ఖరారులో బీజేపీ నాయకత్వం అనూహ్య నిర్ణయం తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెద్దపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, వ్యాపారవేత్త మల్క కొమురయ్యను ఎంపిక చేయడం వెనుక బీసీ సామాజిక వర్గమే కారణమని చెబుతున్నారు. మల్క కొమరయ్య స్వస్థలం పెద్దపల్లి, విద్యారంగ అభివృద్ధి కోసం తనవంతు కృషిగా పాఠశాలలను స్థాపించారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో గణనీయమైన కృషి చేశారని పార్టీ భావిస్తోంది. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్ లో విద్యాసంస్థలను స్థాపించారు. ప్రస్తుతం పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్ చైర్మన్ గా ఉన్నారు. అకడమిక్ అడ్మినిస్ట్రేటర్, అధ్యాపకుడిగా గుర్తింపు ఉన్నది. తనకున్న అపారమైన అనుభవంతో తెలంగాణలో విద్యా నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నారు. గత ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి టికెట్టు ఆశించగా ఈటెల రాజేందర్ కు కేటా మయించడంతో ఆయన విజయం కోసం తనవంతుగా కృషి చేశారు. పార్టీ పెద్దల వద్ద కూడా పరిచయాలు ఉండటం.. విద్యావేత్తగా ముద్రపడి ఉన్న నేపథ్యంలో బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు కూడా. అధిష్టానవర్గం కొమురయ్య అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో టిక్కెట్ ఆశించి భంగపడ్డ కమలనాథులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. టికెట్ తమకే వస్తుందని కరీంనగర్ చెందిన బీజేపీ సీనియర్ నేత పోల్సాని సుగుణాకర్ రావు, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ ప్రచారం కూడా సాగించారు. తీరా టైమ్ కు టికెట్ రాకపోవడంతో సుకుణాకర్ రావు పార్టీ పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లుగా బీజేపీ పార్టీలో కొనసాగుతున్న తనకు బహుమానం ఇదేనా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. బిజెపి లో ఉండడంతో ప్రాణహాని ఉన్నప్పటికీ భయపడకుండా వెనుకడు వేయకుండా కార్యకర్తలకు తోడుగా ముందుకెళ్ళానని, పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమానైనా విజయవంతంగా చేపట్టానని తెలిపారు. ఇతర పార్టీల నుంచి అవకాశాలు వచ్చిన సైద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇలాంటి సమయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. తనలాంటి వారిని విస్మరించి, పార్టీ బలోపేతమైన తర్వాత చేరిన వారికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడం బాధాకరమని సుగుణాకర్ రావు నిర్వేదం వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లోను ఇదే వైఖరి అవలంబించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే సంస్కృతిని మళ్లీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సైతం అవలంబించడం దురదృష్టకరమని వాపోయారు. ఈ విధమైన సంస్కృతి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని సూచించారు. ఈ విషయంలో అధిష్టానం పునర్ ఆలోచించి తనకు టికెట్ కేటాయించాలని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. తిరిగి తనకు టికెట్ కేటాయిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి వస్తానని సుగుణాకర్ రావు స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ముందే ప్రకటించాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు కమలం పార్టీ ముందుగా అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తోంది. పట్టభద్రుల అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందరావు, ప్రసన్న హరికృష్ణ టికెట్ ఆశిస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మరోమారు తమ అభ్యర్థిగా ఖరారు చేసి పార్టీ అధిష్ఠాన వర్గానికి నివేదించింది. అయితే కాంగ్రెస్ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోవడంతో జీవన్ రెడ్డి పోటీలో ఉంటారా లేదా అన్నది అనుమానమేనని ప్రచారం జరుగుతోందిపరిణామా లతో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరింత ఒత్తిడిలో పడింది. బీఆర్ఎస్ నుంచి మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ బీఎన్.రావు, ట్రస్మా నాయకుడు యాదగిరి శేఖర్ రావు టికెట్ ఆశిస్తు ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ అధిష్టానం మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎటువంటి ఆలోచన చేస్తున్నదో ఇటు పార్టీ నేతలకుగాని.. అటు కార్యకర్తలకు గాని అంతుబట్టడం లేదు. అసలు పోటీలో ఉంటామో లేదో కూడా తెలియకపోవడం పార్టీ వర్గాలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. పార్టీ ముఖ్య నేత కేటీఆర్ కేసుల్లో ఇరుక్కోవడం.. కేసీఆర్ బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించి ప్రచార బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందా అనే దానిపై కూడా ఆ పార్టీలో ఇప్పుడు చర్చ జరుగుతోంది. కేవలం పోటీకి బీఆర్ఎస్ విముఖత ప్రదర్శిస్తే పార్టీ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతున్నది. పార్టీ క్యాడర్ కూడా ఇటు కాంగ్రెస్.. అటు బీజేపీ వైపు చీలిపోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనిపై బీఆర్ఎస్ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

### ఉచితాలు వద్దంటూ కొటేషన్..

## సిరిసిల్ల ఆటో డ్రైవర్ పై ప్రశంసల వర్షం

**ఎన్నికల వేళ అధికారమే లక్ష్యంగా ఉచిత హామీలు గుప్పిస్తున్న పార్టీలు**

**ప్రజలను బద్ధకస్తులుగా మార్చడమేనని మేధావుల ఆందోళన**

సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు ఉచితాలు ప్రకటించడం సర్వ సాధారణంగా మారింది. తమను గెలిపిస్తే అన్నీ ఉచితంగా ఇస్తామంటూ పార్టీలు చేసే ప్రకటనల ఆధారంగానే ఓట్లు పడుతున్నాయి. అధికారంలోకి రావాలంటే ఉచిత హామీలు తప్పనిసరి అనే పరిస్థితి నెలకొంది. అయితే, ఇలా ఉచితాలతో ప్రజలను బద్దకస్తులుగా మార్చేస్తున్నారని, ఇలాగే కొనసాగితే దీనివల్ల ప్రభుత్వాలు దివాళా తీస్తాయని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ క్రమంలోనే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఓ ఆటో డ్రైవర్ తన వాహనంపై రాయించిన కొటేషన్ చూసి పలువురు అతడిని మెచ్చుకుంటున్నారు. 'ఉచితాలు వద్దు.. ఉపాధి ముద్దు' అంటూ ఆటో వెనక రాసిన నినాదం జనాలను ఆలోచింప జేస్తోంది. ఓ సాధారణ ఆటో డ్రైవర్ ప్రభుత్వం ఇచ్చే ఉచితాలకు వ్యతిరేకంగా నినదించడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా కేంద్రంలో రాంబాబు అనే వ్యక్తి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన స్థలంలో చిన్న ఇల్లు నిర్మించుకుని ఉంటున్నాడు. కొంతకాలం నేత కార్మికుడిగా పనిచేసిన రాంబాబు అనారోగ్యానికి గురవడంతో వైద్యుల సలహా మేరకు సాంచా పనికి స్వస్తి చెప్పాడు. కోలుకున్నాక ఆటో కొనుక్కుని సిరిసిల్లాలో తిప్పుతూ వచ్చిన డబ్బుతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఆటోపై రాయించిన నినాదంపై రాంబాబు మాట్లాడుతూ.. ఉచితాల వల్ల అన్నీ ఇబ్బందులేనని చెప్పాడు. ఉచితాలకు తాను వ్యతిరేకమని చెబుతున్నాడు. వాటి స్థానంలో యువతకు ఉపాధి కల్పించే పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశాడు. ఆటో ద్వారా వచ్చే ఆదాయమే తప్ప రాంబాబుకు ఇతరత్రా ఆదాయం వచ్చే మార్గాలేవీ లేవు. అయినప్పటికీ వచ్చే ఆ కొద్దిమొత్తంతోనే తల్లిదండ్రులను, భార్యాపిల్లలను పోషించుకుంటూ ప్రభుత్వం నుంచి తాను ఉచితంగా ఏమీ ఆశించబోనని చెబుతూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడు. పదేళ్లుగా ఆటోపై కొటేషన్ తో జనాల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నానని, చాలామంది తన ఆటో వద్ద ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారని రాంబాబు చెప్పాడు.





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశుపక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్నది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..

నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం:** కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదదాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు. **అచ్చెరువొందేలా.. :** ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంవత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను. ఇంతకీ మా గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే హోమ్ ఎక్కడున్నది చెప్పలేదు కదూ! తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గర్లో, కూనురు గ్రామ సమీపంలో ఈ ప్రకృతి నిలయం ఉంది.

చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్దత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

### రెండు నెలలుగా 65 మిలియన్ యూనిట్ల డిమాండ్
### చలి తీవ్రత పెరిగినా.. తగ్గని విద్యుత్ డిమాండ్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : సాధారణంగా చలికాలంలో విద్యుత్ వినియోగం తగ్గుతుంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ఈసారి గ్రేటర్‌లో చలి ఎక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం మాత్రం పెరుగుతూ ఉన్నది. 2023లో గ్రేటర్ వ్యాప్తంగా 50 నుంచి 55 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవగా.. గత రెండు నెలలుగా ప్రతిరోజూ 60-65 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. 2023లో గ్రేటర్ పరిధిలో విద్యుత్ వినియోగం వార్షిక సగటు డిమాండ్ 2917 మెగావాట్ల నుంచి 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి కూడా 10.18 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ 19నుంచి రోజూ గరిష్ఠ స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల వినియోగమవుతోంది. 2023లో ఇదే సమయానికి 217 మి.యూ.లే ఉన్నది. రోజూ ఏకంగా 40 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరగడంతో డిస్కంలు అప్రమత్తమయినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రేటర్‌లోనే గతం కంటే అదనంగా 200 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. నగరంలో పారిశ్రామిక, గృహ వినియోగం వల్ల ఈ డిమాండ్ అధికమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో 2024 డిసెంబర్ నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 2023లో 60.26 లక్షలు ఉన్నాయి. సంవత్సర కాలంలో రెండు లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి. ఆ నాలుగు నెలలు కీలకం..: సాధారణంగా విద్యుత్ వినియోగం మార్చి నుంచి గణనీయంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ స్థాయిలో వాడకం నమోదవుతున్నది. అయితే 2024 మార్చిలో వినియోగం 24.52 శాతం పెరుగుదల కనిపించగా, ఏప్రిల్‌లో 19.66 శాతం, మేలో 13.46 శాతం, జూలైలో 12.91 శాతం పెరుగుదల నమోదైంది. జూన్‌లో మాత్రం వినియోగం తగ్గింది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది వేసవికి డిస్కం కార్యాచరణ చేపట్టింది. గత రెండేళ్లలో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా.. ఈ సారి సెంచరీ దాటుతుందని అంచనా వేస్తున్నారు. గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. జనవరి చివరి వరకు అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అధికారులను ఆదేశించినా ఇంకా పనుల్లో వేగం పుంజుకోలేదు. సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరి మొదటి వారం వరకు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు. మరోవైపు గ్రేటర్లో విద్యుత్ వినియోగం పెరగడానికి గృహజ్యోతి పథకం కూడా కారణంగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 10.5 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులున్నారు. వారిలో గతంలో ప్రతినెలా 100 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లక్షల మంది కనెక్షన్ దారులు గృహజ్యోతి అమలుతో ప్రతినెలా 140-160 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్నారు. మరికొన్నిచోట్ల 180 యూనిట్ల వరకు కరెంట్ వినియోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ పెరిగింది. గ్రేటర్ పరిధిలోని పది సర్కిళ్లలో అత్యధికంగా సంగారెడ్డి సర్కిల్‌లో 2.13 లక్షల మంది, రాజేంద్రనగర్‌లో 1.33 లక్షలు, హబ్సిగూడ సర్కిల్‌లో 1.28 లక్షలు, మేడ్చల్ సర్కిల్లో 1.15 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉండగా.. వినియోగదారులు ఎక్కువగా ఉన్న సర్కిళ్లలో 2023 కంటే 2024లో 15-20శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది.

## పుంజుకుంటున్న కళ్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు






హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఇటీవల కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు భారీ పతనానికి గురయ్యాయి. ఈ క్వార్టర్ రిజల్ట్స్ అద్భుతంగా వచ్చినప్పటికీ వరుసగా స్టాక్ ఫాల్ అవుతూ దాదాపు 40 శాతం పడిపోయింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లను పెంచేందుకు మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఫ్రాడ్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. డబ్బులు తీసుకుని కంపెనీ షేర్లను అమాంతం పెంచేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. కంపెనీపై వస్తున్న ఆరోపణలపై యాజమాన్యం స్పందించింది. తమ కంపెనీ షేర్లను పెంచేందుకు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ షేర్ల పతనం ఆగలేదు. కేవలం రెండు వారాలలోనే రూ.27,400 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. మోతీలాల్ ఓస్వాల్ ఈ ఆరోపణలపై స్పందించింది. తమ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఎలాంటి తప్పు చేయలేదని తెలిపింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్ పెంచేందుకు ఎలాంటి అవినీతి చేయలేదని వివరణ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకటన తర్వాత కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లలో కదలిక వచ్చింది.

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా? మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి? గ్రౌండ్ లో మరింత బలపడాలని భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహూర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగావ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు.నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్? ఈనెలాఖరా నాటికి నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఓ ప్రకటన కూడా చేశారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ రాగానే?. ఈ ప్రక్రియ పట్టాలెక్కుతుందని చెప్పుకొచ్చారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో పార్టీలోని నేతలు పూర్తి నిరాశ నిస్పృహలో ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే..నామినేటెడ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలని నేతలు కోరుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో? రాష్ట్ర నాయకత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ టీపీసీసీ నిర్ణయం తీసుకున్నా? ఢిల్లీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుదా..? లేక మరికొన్ని రోజులు ఆపుతుందా..? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సి ఉంటుంది.పార్టీ పరంగా భర్తీ ప్రక్రియ ఆలస్యమవుతున్నప్పటికీ పదవులు ఆశిస్తున్న నేతలు? మాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఎవరికి వారుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు పావులు కదుపుతున్నారు. ఎలాగైనా పదవి దక్కించుకోవాలని? రాజకీయంగా బలపడాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఆశల పల్లకిలో ఉన్న నేతల్లో ఎంత మందిని అదృష్టం వరిస్తుందో చూడాలి?!

## ఆలయ భూముల్లో సోలార్ పవర్ ఉత్పత్తి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయనున్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తొలుత 22 దేవాలయాల పరిధిలోని 719.12 ఎకరాల్లో వీటిని నెలకొల్పేందుకు ప్లాన్ రెడీ అయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లను నెలకొల్పి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. అందుకు అధికారులు గుర్తించిన 719.12 ఎకరాల ఆలయాల భూముల్లో అత్యధికంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే 356.34 ఎకరాల స్థలాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 109.06 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 96.36 ఎకరాలు గుర్తించారు. మిగిలిన స్థలాలు ఇతర జిల్లాల్లో ఉన్నాయి.

# టిక్‌టాక్ ఈజ్ బ్యాక్..

## ట్రంప్ హామీతో యాప్ సేవల పునరుద్ధరణకు శ్రీకారం




ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో మూగబోయిన విషయం తెలిసిందే. జనబాహుల్యంలో విశేష ఆదరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రావడంతో తన సేవలను సంస్థ ఒకరోజు ముందే నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ శనివారం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే టిక్‌టాక్ మరో ప్రకటన చేసింది. యూజర్లకు తిరిగి సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ మేరకు 'యూఎస్‌లో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అంటూ పోస్టు పెట్టింది. టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. టిక్‌టాక్ కంపెనీలో కనీసం 50 శాతం వాటా అమెరికా పెట్టుబడిదారుల చేతిలో ఉండేలా షరతులు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా వాటి సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. తన ప్రమాణం తర్వాత ఈ ఆర్డర్ పై సంతకం చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. అయితే, 50 శాతం షరతుకు అంగీకరించాలని సూచించారు. తాము తమ వ్యాపారాన్ని చైనాకు గానీ, ఇతరులకు గానీ అప్పగించాలని అనుకోవడం లేదన్నారు. ఇలా చేయడం ద్వారా తమ దేశ పౌరుల డేటా చైనాకు చేరుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై టిక్‌టాక్ స్పందించింది. అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణపై ట్రంప్ నుంచి భరోసా లభించడంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు ఓ ట్వీట్ పెట్టింది. 'మా సర్వీస్ ప్రొవైడర్లతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. అమెరికాలో తిరిగి టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ విషయంలో కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సర్వీస్ ప్రొవైడర్లు ఎదుర్కొనే పెనాల్టీలపై ఆయన హామీ ఇచ్చారు. ఫలితంగా 17 కోట్ల మంది అమెరికన్లకు టిక్ టాక్ సేవలు అందుతాయి. 70 లక్షల చిన్న వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఇది ఏకపక్ష సెన్సార్‌షిప్‌కు వ్యతిరేకంగా ట్రంప్ ఇచ్చిన బలమైన స్టాండ్. టిక్‌టాక్‌ను తిరిగి కొనసాగిస్తూ దీర్ఘ కాలిక పరిష్కారాల కోసం అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పని చేస్తాం' అని తెలిపింది. మరో సందేశంలో 'అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా.. అమెరికాలో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అని పేర్కొంది. 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సంభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీం కోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ క్రమంలో ట్రంప్‌నుంచి భరోసా లభించడంతో అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణకు టిక్‌టాక్ శ్రీకారం చుట్టింది.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. అయితే నగరవాసులకు ట్రాఫిక్ ఫ్రీ జర్నీ అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఫ్లైఓవర్, అండర్ పాస్‌లు, స్కైవేలు.. ఇలా ఎన్నోరకాల చర్యలు తీసుకుంటోంది. రద్దీగా ఉండే జంక్షన్ల వద్ద అనేక ఫ్లైఓవర్లు నిర్మించడం వల్ల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నగరంలో ఇప్పటికే చాలా ఫ్లైఓవర్లు అందుబాటులోకి రాగా.. తాజాగా మరొకటి రెడీ అయింది. త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకుని.. వాహనదారుల ట్రాఫిక్ తిప్పలకు అడ్డుకట్ట వేయనుంది. ఇందులో భాగంగానే అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ త్వరలోనే వాహనదారులకు అందుబాటులోకి రానుంది4 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు ఈ మధ్యే పూర్తి అయ్యాయి. రూ.445 కోట్లతో గోల్నాక నుంచి ఛే నంబర్ జంక్షన్ మీదుగా ముఖ్రం హోటల్ వరకు ఈ ఫ్లై ఓవర్‌ను నిర్మించారు. మొత్తంగా 1.625 కిలోమీటర్ల పొడవుతో నాలుగు లేన్లతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో కోర్ సిటీలో నేషనల్ హైవే అథారిటీ నిర్మించిన మొట్టమొదటి ఫ్లై ... చేరుకుంది. ఇందులో రూ.117 కోట్లు స్ట్రెచర్ కాస్ట్ కాగా.. రూ.99 కోట్లు భూసేకరణ కోసం ఖర్చు అవుతుందని భావించారు.అయితే ఆ మార్గంలో ఉన్న రెండు వర్గాలకు చెందిన కట్టడాల పైనుంచి ఫ్లై ఓవర్ నిర్మించేందుకు వారు ఒప్పుకోలేదు. దీంతో కొంతమేర ఆ రూట్‌ను మార్చడం.. భూసేకరణ అధికంగా కావడం.. సమయం కూడా ఆలస్యం కావడంతో రూ.445 కోట్ల అంచనాతో ఈ ఫ్లైఓవర్ పనులను రివైజ్ చేశారు. ఇందులో రూ.265 కోట్లు స్ట్రెచర్ కాస్ట్.. రూ.180 కోట్లు భూ సేకరణ కోసం ఖర్చు చేశారు. ఈ రూ.180 కోట్ల భూసేకరణ వ్యయంలో రూ.140 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.ఇక ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఉప్పల్ నుంచి ఎంజీబీఎస్ వెళ్లేవారితో పాటు సిటీ నుంచి వరంగల్ హైవే వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరడంతో పాటు.. వారి ప్రయాణ సమయం కూడా తగ్గనుంది. గతంలో ఛే నంబర్, శ్రీరమణ జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే చాదర్‌ఘాట్ నుంచి సిగ్నల్ లేకుండా తగలకుండా రామాంతాపూర్, హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 వరకు సులువుగా చేరుకోవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేదా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ వారు హాజరుకాలేని పక్షంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభిస్తారని సమాచారం.

... ఛానెల్ ఏర్పాటు చేసి సకాలంలో గుండె మార్పిడి చేయటంతో వ్యక్తికి పునర్జన్మను ప్రసాదించినట్లయింది. వివరాల్లోకి వెళితే.. జనవరి 17న రాత్రి 8-9 గంటల సమయంలో ఓ నగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావటంతో అతడి అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. లక్డీకపూల్‌లోని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్‌లో ఓ వ్యక్తి హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతుండటంతో అతడికి దాత గుండెను అమర్చాలని డాక్టర్లు భావించారు. అయితే ఎల్బీనగర్ నుంచి గ్లెనీగల్స్ ఆసుపత్రికి గుండెను తరలించటం సవాల్‌గా మారింది. ఈ దారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. సకాలంలో గుండెను తరలించకపోతే ఉపయోగం ఉండదు. దీంతో హాస్పిటల్ సిబ్బంది ఎల్బీనగర్ మెట్రోను ఆశ్రయించారు. వ్యక్తి ప్రాణం కాపాడేందుకు సహకరించాలని కోరారు.దీంతో వేగంగా స్పందించిన మెట్రో అధికారులు.. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఎల్బీనగర్ నుంచి లక్డీకపూల్ వరకు గ్రీన్ ఛానెల్ ...

... చేర్చారు. వ్యక్తి ప్రాణాలను రక్షించే క్రమంలో క్లిష్టమైన సమయాన్ని ఆదా చేశారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో అధికారులు ప్రకటన విడుదల చేశారు. అత్యవసర సేవలకు మద్దతు ఇవ్వడానికి ఒఖ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడం ద్వారా హైదరాబాద్ మెట్రో సమాజ సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. హైదరాబాద్ మెట్రో ప్రతినిత్యం లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. ట్రాఫిక్ రద్దీ లేకుండా నగరం ఓ మూల నుంచి మరో మూలకు చేరుకునేందుకు చాలా మంది మెట్రోను ఆశ్రయిస్తుంటారు. ప్రతి నిత్యం ఎల్బీనగర్-మియాపూర్, ఎంజీబీఎస్-జేబీఎస్, నాగోల్-రాయదుర్గం మూడు కారిడార్లలో దాదాపు 5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మెట్రోకు ఉన్న ఆదరణ దృష్ట్యా ఫేజ్-లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది.

# సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ



ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒక టీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు లాయర్లు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడికి న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి పంపించిన, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ సహా చిన్నచిన్న పనులు చేసేవాడు. ఆ ఇల్లు నటుడు సైఫ్ అలీఖాన్‌దని తనకు తెలియదని, కేవలం చోరీ కోసమే అందులో ప్రవేశించినట్లు నిందితుడు తెలియజేసినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు



### క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం..
### రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి
### అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు



గోదావరిఖని: యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా క్రీడలను ప్రారంభించారు. అడ్మిన్ డీసీపీ మాట్లాడుతూ....పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24 %ం% 7 విధినిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం/ పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడు పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతుతాయని ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించు కోవాలని గెలుపోటములను ఏవైనా స్ఫూర్తిగా తీసుకోవాలని ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరఫున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ పోటీలు రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్,కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ మరియు అథిలెటిక్ క్రీడలు లలో సెలక్షన్ లు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 నెలల నుంచి తెరుచుకోని కే హబ్ తాళాలు

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించాలని సంకల్పించారు. వివిధ ఆవిష్కరణలకు ఉపయోగపడేందుకు 'కె?హబ్'ను ఏర్పాటు చేశారు. కానీ.. అది ఇంతవరకు తెరుచుకోవడం లేదు. ఫలితంగా కోట్లది రూపాయలు వృథా అవుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ ఉచ్చతర శిక్షా అభియాన్(రూసా) ఫండ్స్ రూ.50 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కాకతీయ యూనివర్సిటీలో కె-హబ్‌ను నిర్మించారు. దాదాపు ఏడాదిన్నర కిందటే పనులన్నీ పూర్తయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని ప్రారంభించడంలో నిర్లక్ష్యం చూపింది. గవర్నమెంట్ మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, స్థానిక నేతలంతా కలిసి ఆర్భాటంగా 'కె?హబ్'ను ప్రారంభించారు.దానిని ప్రారంభించి పది నెలలవుతున్నా కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఇంతవరకు దాని తాళాలు తీసిన పాపాన పోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి 'కె?హబ్' నిర్మాణం, అందులో పరికరాల కోసం రూసా ఫండ్స్ రూ.50 కోట్లు రిలీజ్ అయ్యాయి. కానీ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి యూనివర్సిటీ అధికారులు చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నెలలు గడుస్తున్నా ఆవిష్కరణల వైపు అడుగులు వేయడం లేదు. తాళాలతోనే దర్శనమిస్తోందిరూసా ఫండ్స్‌తో 'కె?హబ్' నిర్మాణానికి సొంత భవనం, ప్రాజెక్టులకు సంబంధించిన పరిశోధన కేంద్రాలు, మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఇందుకు మొదట విడతగా 2020లోనే రూసా రూ.15 కోట్లు విడుదల చేసింది. దీంతో తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.6 కోట్లతో 'కె?హబ్' బిల్డింగ్ పనులు చేపట్టారు. 2022లోనే పనులు పూర్తయ్యాయి. కానీ అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దగా పట్టించుకోక కె?హబ్ ఓపెనింగ్‌కు నోచుకోలేదు.గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం, విద్యార్థుల పరిశోధనలకు దూరమవుతుండటంతో.. సమస్యను ఇక్కడి విద్యార్థి సంఘాల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కె?హబ్ లో ఇంటర్నల్ వర్క్స్ అన్నీ పూర్తి చేశారు. ఆ తరువాత 2024 మార్చి 10వ తేదీన వరంగల్ నగర పర్యటనకు వచ్చిన పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర నేతలంతా కలిసి 'కె?హబ్'ను ప్రారంభించారు. అనంతరం వర్సిటీ అధికారులు కె?హబ్‌కు తాళాలు వేసి పెట్టారు.కె?హబ్ ఏర్పాటు కోసం రూసా ఫండ్స్ రూ.50 కోట్లు రిలీజ్ చేయగా.. అందులో రూ.6 కోట్లతో బిల్డింగ్, రూ.9 కోట్లను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు. రూ.23 కోట్లతో సెంటర్ ఫర్ డ్రగ్ రీసెర్చ్, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్, సెంటర్ ఫర్ నానో డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, సెంటర్ ఫర్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్ ఫిజిక్స్, తదితర పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.మిగతా రూ.12 కోట్లను యూనివర్సిటీ టీచర్ల వ్యక్తిగత పరిశోధనకు కోసం ఖర్చు చేయాలి. కె?హబ్ వినియోగంలోకి వస్తే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫార్మా స్యూటికల్ సైన్స్, రోబోటిక్స్, జియోలాజికల్ సైన్స్, తదితర రంగాల్లో పరిశోధనలు జరిగే అవకాశం ఉంది. యూనివర్సిటీతో పాటు ఇతరుల పరిశోధనలకు కూడా ఇదే ఇంక్యుబేషన్ సెంటర్ కూడా ఉపయోగపడుతుంది.కె?హబ్, పరిశోధనల కోసం ఫండ్స్ రిలీజ్ అయినా.. యూనివర్సిటీ అధికారులు మాత్రం దానిని పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. యూజీసీ ఆఫీసర్లు, కేయూ అధికారుల సమన్వయంతో కంట్రెన్స్ మీటింగ్ నిర్వహించి, కె?హబ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఇక్కడి అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది. కాకతీయ యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కె?హబ్ తెరుచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ అధికారులు తగిన చర్యలు చేపట్టి.. కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనల కోసం ఏర్పాటు చేసిన కె?హబ్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని.. విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ముస్తాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమం

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, సిబ్బందితో కలిసి ముస్తాబాద్ చౌరస్తాలో వాహనదారులకు యువకులకు వ్యాపారస్తులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, తేరుకోలేని క్షోభకు గురి చేస్తుందన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# శబరిమల అయ్యప్పస్వామి ఆలయం మూసివేత

శబరిమల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.



**తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** రాజకీయాలు అన్నప్పుడు పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. మొన్నటి ఎన్నికల్లో లభించినంత ప్రజా మద్దతు ఎప్పటికీ ఉండకపోవచ్చు. అలాంటప్పుడు కూటమిగా పోటీ చేస్తే..గత ఎన్నికల్లో వచ్చినంత ల్యాండ్ స్లైడ్ విక్టరీ కాకపోయిన..ప్రభుత్వ ఏర్పాటుకు మాత్రం ఇబ్బంది ఉండదనేది బాబు, పవన్ ప్లాన్‌గా తెలుస్తోంది.సేమ్‌టైమ్ కూటమిగా గెలిచారు..ఎన్నాళ్లు కలిసి ఉంటారు.? మిత్రబంధం ఎప్పటిదాకా.? అన్న ప్రశ్నలకు కూడా తమ కామెంట్స్‌తో క్లారిటీ ఇచ్చేస్తున్నారు టీడీపీ, జనసేన అధినేతలు. పొత్తు ఉంటుంది.. క్షేత్రస్థాయిలో టీడీపీ-బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు కలిసి నడవాల్సిందేనని ఇండికేషన్ ఇస్తున్నారు.మరో 15 ఏళ్లు పొత్తు ఉంటుందని అని పవన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సీఎం అయ్యేదెప్పుడు అనేది పెద్ద క్వశ్చన్‌గా మారింది. పవన్ మాత్రం పదవుల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమంటున్నారు. ఈ టర్మ్‌లోనే రెండున్నరేళ్లు సీఎం పదవి అడగాలని కొందరు సూచించినా అలాంటి షరతులు ఏం పెట్టలేదు.ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమిగానే రంగంలోకి దిగుతాం. మొన్న గెలిచామని లైట్ తీసుకోవడం లేదు.. ఇంకో పదిహేనేళ్లు టీడీపీతోనే దోస్తీ అంటున్నారు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్. కలిసి కదం తొక్కి మొన్నే సత్తా చాటాం..రాబోయే రోజుల్లోనూ కలిసే నడుస్తాం..నవ్యాంధ్రను ఒక్కో మెట్టుపైకి ఎక్కిస్తామంటూ..కూటమి ఫ్యూచర్‌పై అటు సీఎం చంద్రబాబు, ఇటు డిప్యూటీ సీఎం పవన్ ఫుల్ క్లారిటీతో ఉన్నారు.మరో పదిహేనేళ్లు కలిసే ఉండాలని భావిస్తున్నాం. రెండు రోజుల నుంచి డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలివి. గతంలోనూ కూటమిగానే ముందుకెళ్తామని చెప్పారు పవన్. ఇప్పుడు మరింత గట్టిగా తన వాదనను వినిపిస్తున్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతల మధ్య అక్కడక్కడ విభేదాలు వచ్చాయి. నియోజకవర్గాల్లో మూడు పార్టీల లీడర్లకు కోఆర్డినేషన్ మిస్ అవడంతో పాటు వైసీపీ నుంచి వచ్చే నేతల చేరికల విషయం లోనూ కాస్త గ్యాప్ ఏర్పడింది.అనంతపురంలో బీజేపీ వర్సెస్ టీడీపీ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో టీడీపీ వర్సెస్ జనసేన.. ఇలా పలు జిల్లాల్లో కూటమి నేతల మధ్య గొడవలు రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీశాయి. ఇలాంటి సందర్భాల్లో పొత్తు ఉంటుందని కుండ బద్దలుకొట్టి చెప్తున్నారు పవన్. అయితే నియోజకవర్గాల్లో మూడు పార్టీల నేతల సఖ్యత కుదరకపోవడంతో పొత్తు కష్టమేనన్న వాదనలు వినిపించాయి. ఎన్నికలు వచ్చినా..2029లో ఎలక్షన్స్ జరిగినా కలిసే పోటీ చేస్తాం.. ఇప్పటి నుంచే ఎన్నికలకు రెడీ అవతున్నామంటూ బాబు చెప్పడం హాట్ టాపిక్ అయింది. అధికారంలోకి వచ్చాం..అవసరమైపోయింది కాకుండా..కలసి నడిస్తే పార్టీలకు, ప్రజలకు జరిగే మేలోంటి తెలిసిన నాయకులుగా అటు చంద్రబాబు, ఇటు పవన్ బిహేవ్ చేస్తున్నారు.ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాయి. ఇందులో ఒక్క టీడీపీకి మాత్రమే గెలుపును సొంతం చేసుకునేంత ఓటు బ్యాంకు ఉంది. జనసేనకు పవన్ ఇమేజ్, క్యాస్ట్ ఈక్వేషన్స్‌తో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ సొంతంగా గెలిచేంత బలం లేదు. అలా అని కీలకం కాదని చెప్పలేం. ఏపీలో గెలుపోటములను డిసైడ్ చేసేంత సత్తా మాత్రం జనసేకు ఉంది. ఇక బీజేపీ అయితే కూటమితోనే అన్నో ఇన్నో సీట్లు సంపాదిస్తూ వస్తోంది. సో ఈ నేపథ్యంలో అధికారంలో ఉండాలని కోరుకునే ఈ మూడు పార్టీలు..కలిసి పోటీ చేస్తేనే పవర్ స్టీరింగ్‌ను పట్టుకోగలవన్నది రాజకీయ నిపుణుల అభిప్రాయం.పొత్తుపై ముందే అలర్ట్ అవడం వెనుక ఇంకో స్ట్రాటజీ ఉందట. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా అంతో ఇంతో ప్రజావ్యతిరేకత కామన్. డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండే ఆ ఓటు షేర్ మీదే గెలుపోటములు డిపెండ్ అయి ఉంటాయ్. అందుకే ఎవరిదారి వారిదే అని కాకుండా..లాంగ్ లివ్ కూటమి అంటున్నారు బాబు, పవన్.రాష్ట్రంలో జనసేన, బీజేపీ కంటే టీడీపీ ఓటు బ్యాంకే ఎక్కువ. ఆ పార్టీనే బూత్ స్థాయి వరకు చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఆ తర్వాత ప్రతీ ఊర్లో పవన్‌కు అభిమానులు ఉంటారు. అంత పటిష్టంగా ఉండి కూటమిని లీడ్ చేస్తున్న టీడీపీ, జనసేన అధినేతలే పొత్తు ఉంటుందని పదేపదే చెప్పడం వెనుక పెద్ద ప్లానే ఉన్నట్లు కనిపిస్తోంది.రాబోయే రోజుల్లో కూడా కలిసి నడుస్తామంటే పవన్ సీఎం పదవి ఆశలు వదులుకున్నారా అన్న చర్చ జరుగుతోంది. లేక కూటమిగా పోటీ చేస్తేనే గెలుపు సాధ్యమని భావిస్తున్నారా.? టీడీపీకి అండగా నిలిచి..వాళ్ల మద్దతుతోనే సీఎం పదవిలో కూర్చోవాలని స్కెచ్ వేస్తున్నారా అనేది ఆసక్తికరంగా మారింది. పవన్ కామెంట్స్ నేపథ్యంలో ఏపీ పాలిటిక్స్ రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతున్నాయో చూడాలి మరి.

వినిపించుకోవడానికి జడ్జ్ అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరం చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టుకు వెల్లడించాడు .'నేను ఈ నేరం చేయలేదు. ఏ కారణం లేకుండానే నన్ను ఇందులో ఇరికించారు. నన్ను దోషిగా నిలబెట్టారు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమ య్యాయని నేను విన్నాను. నన్ను ఇరికించారో, లేదో దానిని బట్టి మీరే నిర్ణయించుకోండి. నాతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారు. నేను అమాయకుడిని. నేను ఎప్పుడూ రుద్రాక్ష ధరిస్తాను. నేను నేరం చేసి ఉంటే.. అవి ఘటనాస్థలంలోనే ఊడిపోయి ఉండేవి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మీరు ఇవన్నీ చూశారని అన్నాడు. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌ను కోర్టు దోషీగా తేల్చింది. అయితే, సోమవారం సీల్దా కోర్టు అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ మీరు ఏదైనా చెప్పాలనుకుంటున్నారా అని ప్రశ్నించగా.. సంజయ్ రాయ్ మాట్లాడుతూ.. వారు నన్ను బలవంతంగా పత్రాలపై సంతకం చేయించారు.. నేను నిర్దోషిని అని పేర్కొన్నాడు. ఏ కారణం లేకుండా నన్ను ఈ కేసులో ఇరికించారు అని నిందితుడు సంజయ్ రాయ్ పేర్కొన్నాడు. నేను ఎప్పుడూ రుద్రాక్ష గొలుసు ధరిస్తానని ముందే చెప్పాను.. నేను నేరం చేసి ఉంటే, అది నేరం జరిగిన ప్రదేశంలో విరిగిపోయేది.. పోలీసులు, సీబీఐ అధికారులు నన్ను మాట్లాడనివ్వలేదు.. చాలా కాగితాలపై నన్ను బలవంతంగా సంతకం చేయించుకున్నారు.. అలాగే, వాళ్లు నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టులో సంజయ్ రాయ్ చెప్పాడు. ఇక, సంజయ్ రాయ్ స్టేట్‌మెంట్‌లకు జడ్జి అనిర్బన్ దాస్ సమాధానమిస్తూ.. నాతో మాట్లాడేందుకు దాదాపు సగం రోజుల సమయం ఇచ్చాను.. మూడు గంటల పాటు నీ మాటలు విన్నాను.. నా ముందు సమర్పించిన అభియోగాలు, సాక్ష్యాలు, పత్రాలు, సాక్షులు అన్నీ పరిశీలించా.. వాటి ఆధారంగానే నిన్ను దోషిగా గుర్తించాను అని పేర్కొన్నారు. మీరు ఇప్పటికే దోషిగా నిరూపించబడ్డారని వెల్లడించారు.

# మధారపు మమత చూపు సజీవం

## నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు



**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ రామగిరి మండలం సెంటినరీకాలనీ లో నివాసం ఉంటున్న (ఎస్ టి 2-977) మాదారపు కేశవరావు కమల పెద్ద కూతురు మమత (35)సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి ఒప్పుకోవడం జరిగింది వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి లకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారం తో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన మమత తల్లిదండ్రులు కేశవరావు కమల మరియు కుటుంబ సభ్యులకు , వారి బంధుమిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మరియు సదాశయ ఫౌండేషన్ తరపున మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి, యాదవ్ , అల్లెంకి రామారావు,డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య, శ్రీకాంత్ రావు, గౌడ సత్యం,కొదటి రాము,రాజా శేఖర్ రెడ్డి,ప్రకాష్ రావు,భీం రావ్, సురేందర్ రావు,అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు,కపరబోయిన భాస్కర్, ఆనందం, పాషా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డీజీపీ రేసులో హరీష్ గుప్తా



**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** ఏపీలో కొత్త డీజీపీ ఎంపికపై మళ్లీ చర్చ మొదలైంది. జనవరి నెలాఖర్లో ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమల రావు పదవీ విరమణ చేయనుండటంతో ఆయన స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తి కరంగా మారింది. ప్రస్తుత డీజీపీని కొనసాగించడంపై యూపీఎస్సీకి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదన పంపకపోవడంతో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యం కానుంది.మరోవైపు కొత్త డీజీపీ రేసులో మాజీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం హరీష్ కుమార్ గుప్తాను గత మేలో డీజీపీగా నియమించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాట్లలో పోలీసులు విఫలం కావడం, గత ఏడాది జూన్ 12న నగరంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడం వివాదాస్పదమైంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విఐపిలు కూడా సకాలంలో చేరుకోలేకపోయారు. ఆ తర్వాత అనూహ్యంగా జూన్ 21వ తేదీన డీజీపీగా ద్వారకా తిరుమలరావును రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందిద్వారకా తిరుమల రావు పదవీ కాలం జనవరి 31తో ముగియనుండటంతో ఆయన్ని మరికొంత కాలం పొడిగిస్తారా లేదా అనే దానిపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన తర్వాత కొత్త డీజీపీ ఎంపికపై నిర్ణయం తీసుకుంటారు. ద్వారకా తిరుమల రావు తర్వాత సీనియార్టీలో మొదటి స్థానంలో ఉన్నఅంజనీ కుమార్ ఏపీ క్యాడర్‌కు రాలేదు. ఆయన తర్వాత ఉన్న హరీష్ కుమార్ గుప్తా 2025 ఆగస్టులో పదవీ విరమణ చేస్తారు. ద్వారకా తిరుమలరావు పదవీ కాలాన్ని పొడిగిస్తే హరీష్‌కుమార్‌కు డీజీపీ అవకాశం దక్కదు. దీంతో ప్రభుత్వం సీనియార్టీ ప్రాతిపదికన హరీష్ కుమార్‌కు అవకాశం ఇచ్చే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.గత ఏడాది మే6వ తేదీన హరీశ్ కుమార్ గుప్తాను కేంద్ర ఎన్నికల సంఘం డీజీపీగా ఎంపిక చేసింది. 1992 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన హరీశ్ కుమార్ గుప్తాను డీజీపీగా నియమించాలని ఈ మేరకు సీఎస్ కు జవహర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. మే 5న ఏపీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసింది.రాజకీయ ఆరోపణల నేపథ్యంలో రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసిన ఈసీ ఆయన స్థానంలో హరీష్‌ను ఎంపిక చేసింది. సీనియార్టీలో ద్వారకా తిరుమల రావు, హరీశ్ కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ ల పేర్లను ఏపీ సీఎస్ ఈసీకి సూచించారు. వీరిలో సీనియర్ ఐపీఎస్, 1992 బ్యాచ్ కు చెందిన హరీశ్ కుమార్ గుప్తా పేరును ఈసీ డీజీపీగా ఎంపిక చేసింది. జమ్మూ కశ్మీర్‌కు చెందిన హరీష్ కుమార్ ఏపీ క్యాడర్‌కు ఎంపికయ్యారు.సీనియార్టీలో హరీష్ తర్వాత స్థానాల్లో సీతారామాంజనేయులు, కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉన్నారు. ఆ తర్వాత 93 బ్యాచ్‌కు చెందిన నళినీ ప్రభాత్, మహేష్ దీక్షిత్‌లు కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. అమిత్ గార్గ్ సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఉన్నారు. 94 బ్యాచ్‌లో పీవీ సునీల్, కుమార్ విశ్వజిత్, రవిశంకర్ అయ్యన్నార్, బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు. హరీష్ కుమార్ తర్వాత డీజీపీ రేసులో బాలసుబ్రహ్మణ్యం, రవిశంకర్ అయ్యన్నార్, కుమార్ విశ్వజిత్ లు ఉంటారు.

# ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు.విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ప్రజల తలసరి ఆదాయం, ఆరోగ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఇక సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## కన్నడ బిగ్ బాస్ యాంకర్ గా హీరో సుధీప్

**బెంగళూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** ప్రముఖ సెలబ్రిటీ రియాల్టీ షో బిగ్బాస్ కన్నడకు హీరో సుదీప్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. దాదాపు 11 సీజన్ల నుంచి హోస్ట్గా వినోదాన్ని అందించిన ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై తాను ఈ కార్యక్రమానికి హోస్ట్గా చేయనని వెల్లడించారు. రానున్న గ్రాండ్ ఫినాలే తర్వాత తాను ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా కనిపించనని పేర్కొంటూ తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతర్గతంగా జరిగిన కొన్ని ఇబ్బందుల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బిగ్బాస్ కార్యక్రమం మొదలైన నాటినుంచి సుదీప్ మాత్రమే హోస్ట్గా చేస్తున్నారు. వీకెండ్ ఎపిసోడ్స్లో తన హోస్టింగ్తో ప్రేక్షకుల మన్ననలు సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ప్రసారం అవుతోన్న 11వ సీజన్ జనవరి 26తో ముగియనుంది.

# మునిపల్లిలో మంత్రి దామోదర పర్యటన

**మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడు మండలాలలో పర్యటించారు. మునిపల్లి మండలం బుదేరా గ్రామంలోనీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లను పరిశీలించారు. కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతుల భవన నిర్మాణాలను, డ్రైనేజీ వ్యవస్థను, క్రీడా మైదాన నిర్మాణ పనులను, కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. అనంతరం, తాటిపల్లి గ్రామంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. పాఠశాల అభివృద్ధి కి అవసరమైన మౌలిక సదుపాయాలను సిఎస్ఆర్ నిధులతో చేపడతామన్నారు. కేజీబీవీ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు.పాఠశాల విద్యార్థులకు విశాలమైన డైనింగ్ హాల్ నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు, ఆర్ ఓ ప్లాంట్ , అదనపు తరగతి గదుల నిర్మాణం, పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులను సిఎస్ఆర్ ఫండ్స్ తో చేపడుతామన్నారు దామోదర్ రాజనర్సింహ.రాయికోడు మండలంలోని నూతనంగా ఏర్పాటుచేసిన అక్షయ హాస్పిటల్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.



## - సమయపాలన పాటించని వైద్యులు..
## - నాణ్యమైన వైద్యం ఎండమావేనా..?

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదు అన్న సామెత నిజమో అబద్దమో తెలియదు గాని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యుల బాగోతాలు మూడు పువ్వులు ఆరు కాయలు వలె నడుస్తుంది అన్న విమర్శలు జిల్లాలో జోరుగా వినిపిస్తున్నాయి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో చేస్తున్న ప్రణాళికలు క్షేత్రస్థాయిలో ఫలించటం లేదన్న అపోహ ప్రజల్లో నెలకొంది దానికి ప్రధానంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న అధికారి అండదండలతో ఈ తంతు సాగుతుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి వరంగల్ జిల్లాలో 14 మండలాలు ఉండగా ఆయా మండలాలలో నెలకొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు సమయపాలన పాటించకపోవడం పై గ్రామాలలో మండలాలలో ప్రజలు పెదవిరుస్తున్నారు ఇటీవల జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని కొన్ని మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని చేసిన సూచనలు ఎక్కడ అమలు కావటం లేదన్న అపవాదు ప్రజల్లో వినిపిస్తోంది కఠినమైన రీతిలో చర్యలు లేకపోవడంతో వైద్యాధికారి సూచనలను అధికారులతో పాటు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది నిబంధనలను పాటించకపోవడంపై మండలాలలో తీవ్రమైన నిరసన వ్యక్తం అవుతుంది గతంతో పోలిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఎంతో పటిష్టవంతంగా బలవపేతం చేస్తున్న వైద్య సేవలు మాత్రం మునుపటి కంటే మెరుగన్న రీతిలో ఉండటం లేదన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి తనిఖీలు సర్వసాధారణంగా జరుగుతుంటాయి అన్న అభిప్రాయం కిందిస్థాయి సిబ్బందిలో ఉండటంతో వాటిని పాటించేవారు ఎక్కడా కనిపించడం లేదన్న అభిప్రాయం ప్రజల వ్యక్తం అవుతుంది వీటికి తోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ సందంగా తయారైందని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు యధా రాజా తథా ప్రజా అన్న రీతిలో వరంగల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. **తనిఖీలు సరే చర్యలేవి ?:** వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యులు విచ్చలవిడిగా ఆస్పత్రులను నిర్వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు వైద్యం నారాయను హరి అన్నారు పెద్దలు కానీ వైద్యులు ఆసుపత్రికి వచ్చిన ప్రజలను ముక్కు పిండి వివిధ పరీక్షల పేరుతో జేబులు ఖాళీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లాలో ఎవరు నిజమైన వైద్యులు కాదో తెలవక మోసపోయే పరిస్థితి జిల్లాలో నెలకొందని ప్రజలు అనుకుంటున్నారు వరంగల్ జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లా జోరు కొనసాగుదుతుండడంతో నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్న చర్చ కొనసాగుతోంది ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను తనిఖీ చేసి వస్తున్నారే కానీ నాణ్యమైన వైద్య సేవలో నిర్వాహలలో జరుగుతున్న లోపాలపై దృష్టి సారించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు అదేవిధంగా జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లో జోరుకు నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలకు వైద్యాధికారి ముందుకు రాకపోవడంతో వారు తీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. అలాంటప్పుడు వరంగల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎక్కడ అందుతాయని ప్రజలు నిలదీస్తున్నారు వరంగల్ జిల్లాలోని నర్సంపేట నల్లబెల్లి జిల్లాలోని ఇతర మండలాలలో నకిలీ వైద్యాధికారుల జోరు కొనసాగుతుండడంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సరిగా స్పందించకపోవడం అధికారుల తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారు. **నాణ్యమైన వైద్యం ఎండమావేనా.?:** వరంగల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం ఎండమావేనా అన్న సందేహం వ్యక్తం అవుతుంది వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల్లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకపోవడం ప్రజలకు వైద్యాన్ని అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు ప్రభుత్వాలు మారిన క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు వారి ప్రవర్తనను మార్చుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు వీళ్ళ సొమ్మేం పోయింది అన్న రీతిలో ప్రజలు బహిరంగంగా వైద్యులపై విమర్శలు చేస్తున్న పరిస్థితి గ్రామాల్లో నెలకొంది ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జిల్లాలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని చేసిన ప్రయత్నాలపై అధికారుల నిర్లక్ష్యం ఓ శాపం లో మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి తీర్పట్ల ప్రజల్లో నిరసన వ్యక్తం పరిస్థితి చోటుచేసుకుంది జిల్లా విద్య ఆరోగ్యశాఖ అధికారి సక్రమంగా పనిచేస్తే కిందిస్థాయిలో ఉండే సిబ్బంది అంతే రీతిలో పనిచేస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయి తూతూ మంత్రంగా విధులను నిర్వహిస్తే కిందిస్థాయి అధికారులు అంతకంటే మరి అధ్వానమైన రీతిలో సేవలను చేస్తారన్న అభిప్రాయం ప్రజలను నెలకొంది ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు జిల్లాలో పనిచేసే అధికారులు సమయపాలన పాటిస్తూ ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పరిధిలోని గ్రామాలలో క్షయ నివారణ, కుష్టు నివారణ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, క్రిమి కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు, రక్తహీనత, హెచ్ఐవి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యలు పట్ల కళాజాత ద్వారా కళాజాత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో కళాజాత కార్యక్రమాలు చేపట్టడం జరిగినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన మహాదేవపూర్ మండలం అంబటి పల్లి, భూపాలపల్లి మండలం ఆజాంనగర్, మహాముత్తారంలలోని 30 గ్రామ పంచాయతీలలో కళా జాత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు. ఇట్టి కళజాత కార్యక్రమాలు 30-01-2025 వరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని తెలిపారు.

## పెగడపల్లి రాజన్న ఆలయానికి విరాళం అందజేత




ధర్మపురి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాంగణములో నిర్మాణం జరుగుచున్న మహాప్రాకారం రాజగోపురం పైన ప్రతిష్టించు దేవతా విగ్రహాల నిమిత్తం పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన.శ్రీ మతి %ఽ%శ్రీ కొత్తకొండ కనకతార - శ్రీనివాస్ దంపతుల కుమారుడు నరేష్ 16,016 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో అభివృద్ధి బాటలో మంథని

## – చివరి మున్సిపల్ సమావేశంలో పాలకవర్గ సభ్యులు



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండ దండలతో మంథని ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని మంథని చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు అన్నారు.మంథని మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగిస్తున్నందున చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ మనోహర్ సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 11, 13 వ వార్డు సంబంధించి ఎంఎన్ఆర్ నగర్ ముస్కుల నారాయణరెడ్డి నగర్, పోచమ్మ డబుల్ బెడ్ రూమ్ ఏరియాకి శివ నాగపూరి కాలనీ, 1వ వార్డు పవర్ హౌస్ కాలని ని శ్రీపాద కాలనీగా కొనసాగించుటకు తీర్మానించారు, 1వ వార్డు శ్రీపాద కాలని 10 గుంటల ప్రభుత్వ స్థలంలో 5 గుంటలు బీసీ కమిటీ హాల్ మరొక 5గుంటల లో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేయుటకు ఇతరత అంశాల మీద తీర్మానం చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమములో భాగంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అభివృద్ధి పనులద్వారా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు కు రోడ్లు మరియు డ్రైనేజీ ఒక కోటి రూపాయలు 13 వార్డులకు గాను 13.95 కోట్ల రూపాయలు మంజూరి చేయించి ఇప్పటి వరకు 85% శాతం పనులను పూర్తి చేపించడం జరిగిందని తెలిపారు.మునిసిపల్ ఆఫీస్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ యందు సెగ్రి గేషన్ షెడ్, డి.ఆర్.సి.సి. కంపోస్ట్ షెడ్, ఆఫీస్ రూమ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ మరియు ఆర్చ్ల నిర్మాణం కొరకు : రూ. 9.20 కోట్లు మంథని పట్టణములో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు కొరకు : రూ. 6.71 కోట్లు వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మరియు వివిధ వార్డులలో సైడ్ డ్రైనులు మరియు సి.సి. రోడ్ల నిర్మాణము కొరకు : రూ. 8.14 కోట్లు,మంథని మున్సిపాలిటీ లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారముతో మొత్తం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ నిధుల ద్వారా : 38.00 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం జరిగింది. నూతన హంగులతో ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ కొరకు 95 లక్షలు, మంథని గోదావరి నది వంతెన నిర్మాణం కొరకు 135 కోట్ల రూపాయలు మంజూరి చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ శ్రీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి-పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర -శంకర్, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ-రమేష్, చొప్పకట్ల హనుమంతరావు, వీకే. రవి, వేములక్ష్మి-సమ్మయ్య పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థుల మృతి

కోసిగి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : : కోసిగి మండలం జంపాపురం గ్రామంలో నీటి కుంటలో పడి ఒకే ఇంటికి చెందిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 7 తరగతి , 5 వతరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు తమ గ్రామ సమీపంలో నీటి కుంట వద్ద కాల కృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి అందులో ప్రమాదవశాత్తు పడ్డారు. ఒకరిని కాపాడేందుకు వెళ్లి మరొకరు మృతి చెందారు. ఇద్దరు ఒకటే కుటుంబాలు చెందిన వారు కావడంతో.. గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి..

# మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నిక

## -అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్





మణుగూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : మణుగూరు ప్రింట్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం పట్టణంలోని మౌనిక రెస్టారెంట్ వేదికగా సీనియర్ జర్నలిస్ట్ పూజారి చందు ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానంగా ప్రకటన చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా సాబీర్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కలిసి మిగతా కమిటీలను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈరెల్లి కిషోర్, దామళ్ల వెంకన్న, చీఫ్ అడ్వైజర్లుగా పూజారి చందు, మాచర్ల శ్రీనివాస్, వంగూరి నాగేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్లుగా బిల్లా సీతారామయ్య, మల్లిడి భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాదెళ్ల సతీష్, డి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్టాలిన్, మిట్టపల్లి శ్యామ్, కనుకు రమేష్, సహాయ కార్యదర్శులుగా కంపాటి రాజేంద్రప్రసాద్, భోగా ఓదెలు, స్పోర్ట్స్ విభాగంకు నక్క సురేష్, పొడుతూరి ప్రసాద్, కలవల వెంకట్, కల్చరల్ విభాగంకు ఉల్లి రామారావు, పులిపాటి పాపారావులను కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఏర్పడిన ప్రెస్ క్లబ్ తర్వాత మనస్పర్థలతో చిన్నాభిన్నమై అస్తవ్యస్తంగా తయారైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రింట్ మీడియా అందరూ ఒకతాటి పైకొచ్చి 50 మందితో నూతన క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు వచ్చే సంక్షేమ ఫలాలు అందరికి అందే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లేకపోవడంతో జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయుటకు కట్టుబడి ఉన్నామని వారు పేర్కొన్నారు. నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే పాయం : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్, కార్యదర్శి మారుతి శ్రీనివాస్, కోశాధికారి సాబీర్ పాషాలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూల బుక్కె అందించి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటికీ కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు.

# తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు

## క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు...అందుకే వాస్తవాలన్నీ క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11న జరిగిన ఘటనపై తెదేపా క్రమశిక్షణ కమిటీ సభ్యులకు నేరుగా, రాతపూర్వకంగా తన వివరణ ఇచ్చానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. 'సోషల్ మీడియాలో వచ్చేది వేరు.. జరిగిన వాస్తవం వేరు. కంచె తొలగింపు ఘటన యాదృచ్ఛికంగా జరిగింది. కంచె ఉన్న విషయం అక్కడికి వెళ్లే వరకు తెలియదు. నాపై ఫిర్యాదు చేసిన వాళ్లే ఇవాళ నాతో కలిసి పనిచేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లను ఎవరూ దూరం పెట్టరు. తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు' అని కొలికపూడి అన్నారు. ఈ నెల 11న కొలికపూడి.. ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని తెదేపా గ్రామ కార్యదర్శి భూక్యా రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ గ్రామంలో రాంబాబుకి, ఆయనకు వరుసకు సోదరుడయ్యే... వైకాపా నాయకుడు భూక్యా కృష్ణకు ఎప్పటి నుంచో ఆస్తి తగాదా ఉంది. ఇటీవల గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డు తన స్థలంలోనే వేశారని.. వివాదం తేలేవరకు రోడ్డుని ఎవరూ వినియోగించడానికి వీల్లేదని కృష్ణ దానిపై కంచె వేశారు. రాంబాబు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. ఆ రోడ్డు దగ్గరకు వెళ్లి కృష్ణ, ఆయన భార్య భూక్యా చంటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తమ ఇంట్లోకి వచ్చి తన భర్తను, తనను కొట్టారంటూ... భూక్యా చంటి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తెదేపాలోని మెజార్టీ వర్గాలు కూడా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్నాయి. దీంతో సోమవారం ఎమ్మెల్యేను క్రమశిక్షణ సంఘం ముందుకు పిలిపించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు కొలికపూడి వివరణ ఇచ్చారు.

## ఒక్క రూపాయన్న తెచ్చారా

గాజువాక. యదార్థవాది ప్రతినిధి, జనవరి 20 : ఐదేళ్ల వైసీపీ పాలనలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఒక్క రూపాయైనా తెచ్చా రా అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశ్నిం చారు. ఆర్థిక సంక్షోభం నుండి ఉక్కు ను కాపాడిన ఘనత ఎన్డీఏ కూట మిదేనన్నారు. ఉక్కు గట్టెక్కించిన ప్రధాని మోదీ,సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. ప్లాంటు కష్టాల్లో ఉందని తెలిసీ కూడా ఏనాడు వైసీపీ పోరాడిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పు డు కూటమి ప్రభుత్వంలో ప్లాంటు కు ఆర్థిక భరోసా ఇవ్వడంతో వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. సమావేశంలో జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు, పట్టణ,ఆర్థిక మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,బొండా ఎల్లాజి,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'గేమ్ ఛేంజర్' డిజాస్టర్ అన్న ఊర్వశి రౌతేలా..




బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మళ్లీ తన నోటికి పని చెప్పింది. ఇప్పటికే క్రికెటర్ రిషబ్ పంత్‌తో పాటు సైఫ్ అలీఖాన్ పై సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచిన ఈ భామ తాజాగా.. తన నోటి దూలతో గేమ్ ఛేంజర్ సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి వార్తల్లో నిలిచింది. రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. అగ్ర నిర్మాత దిల్‌రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. శంకర్ మ్యాజిక్ ఈ సినిమాకి పనిచేయక పోగా.. అదే పాత రోడ్డ కొట్టుడు కమర్షియల్ సినిమా అని నెటిజన్లు కామెంట్లు చేశారు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను డిజాస్టర్ అంటూ నోరు జారింది నటి ఊర్వశి రౌతేలా. బాలకృష్ణ డాకు మహారాజ్‌తో ఇటీవల హిట్టు అందుకున్న ఈ అమ్మడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కియారా అద్వానీ నటించిన గేమ్ ఛేంజర్ డిజాస్టర్ అయ్యిందని.. నేను నటించిన డాకు మహారాజ్ సినిమా సూపర్ హిట్ అయ్యిందని.. ఇందులో నా తప్పులేదని.. అలాగే సినిమా బాగా లేకున్న పెయిడ్ పీఆర్‌లు చేసిన జనాలు తిప్పికోడతారని ఊర్వశి చెప్పుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# సినిమా



# నలుగురిలో సాయిపల్లవికి చిర్రెత్తుకొచ్చే ఒకే ఒక్క పని!



అందమైన హీరోయిన్లు సాధారణ జనాల్లోకి వెళ్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది? చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు ఆటోగ్రాఫులంటూ మీద మీదకు వెళ్లేవారు. ఇప్పుడు సెల్ఫీలంటూ ముఖం మీద ముఖం పెట్టి క్లిక్ మనిపిస్తున్నారు. చుట్టూ ఎలాంటి పరిస్థితులున్నా సరే సెల్ఫీ ప్లీజ్ అంటూ మీద మీద కి వెళ్తుంటారు. ఆ జన సమూహంలో ఫోటోలు ఇవ్వడానికి వాళ్లు కూడా చాలా ఇబ్బంది పడుతుంటారు. ఎంత సహనంగా ఉండాలన్నా? ఒక్కోసారి ఆ సహనాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతుంటాయి. అయితే ఇలా ఫోటోలు తీసుకోవడమే కాదు అనుమతి లేకుండా ఫోటో తీసుకోవడం కూడా అస్సలు ఇష్టముండదని సాయి పల్లవి అభిప్రాయపడింది. నలుగురిలోకి వెళ్లినప్పుడు ఫోటోలు కోసం వెంట పడతారు. కానీ ఇలా చేయడం తనకు ఎంత మాత్రం నచ్చదంది. తానేమీ చెట్టునో? పుట్టనో? కాదంది. అలాగే ఓ విలువైన కట్టడాన్నో కాదు అంది. ఇలా కాకుండా మీతో ఫోటో తీసుకోవచ్చా? అని అడిగితే ఎంత బాగుంటుంది. అలా అడిగితే ఎవరైనా వద్దు అని అంటారా? అలాగే చుట్టూ ఎక్కు మంది ఉండి అందరూ ఒకేసారి తనని చూస్తే చాలా ఇబ్బందిగా ఫీలవుతుందిట. లోలోపల కంగారు, భయంగానూ అనిపిస్తుంది అంది. ఆ సమయంలో ఎంతో ఆందోళనకు గురవుతుందిట. అలాగే ఎవరైనా అదే పనిగా ప్రశంసించినా సరే అలాంటి అనుభూతే కలుగుతుందిట.ఆ సమయంలో ఒకటి రెండు అని అంకీలు లెక్కపెట్టి ఆ సందర్భం నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తానంది. అలాగే అమ్మడికి అతిగా ఆలోచించే అలవాటు కూడా ఉందిట. దాన్నిపోగొట్టుకునేందుకు ప్రతీరోజు క్రమం తప్పకుండా ధ్యానం చేస్తుందిట. తక్కువ వ్యాకప్ వేసుకోవడం..సంప్రదాయ బద్దంగా ఉండటం అంటే ఇష్టమంది. కొంత మంది మోడ్రన్ బ్యూటీ గా ఎందుకు ఉండవు? అని అడుగుతారంది. కానీ దానికి తన నుంచి ఎలాంటి సమాధానం వెళ్లదని చెప్పుకొచ్చింది.

# సంక్రాంతికి వస్తున్నాం.. బయ్యర్లకు పండగే పండగ!



విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా థియేటర్లలో ఊహించని రేంజ్ లో సందడి చేస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి పండుగకు వచ్చిన ప్రతి ప్రేక్షకుడి మన్ననలు పొందుతూ భారీ వసూళ్లు సాధిస్తోంది. వెంకటేష్ తన విలక్షణ నటనతో మరోసారి మెప్పించి, ఈ చిత్రాన్ని పూర్తిగా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు చేరువ చేశాడు. ఈ సినిమా మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకొని, బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. నైజాం, వైజాగ్ ప్రాంతాల్లో ఈ సినిమా ఆరంభం నుండి స్ట్రాంగ్ హోల్డ్ చూపుతూ, ఆదివారం ఉదయం షోలు వరకు అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తోంది. వీకెండ్ ముగింపు సమయానికి ఈ సినిమా కలెక్షన్లలో మరింత దూసుకెళ్లే అవకాశముంది. వెంకటేష్ కెరీర్ లోనే సాలీడ్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా ఇది నిలిచింది. నైజాం ప్రాంతంలోనే ఈ సినిమా ఎక్కువ స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది. శనివారం ఉదయం షోలు 71 లక్షల గ్రాస్ వసూళ్లు సాధించగా, ఆదివారం ఉదయం షోలు ఏకంగా 1.20 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించాయి. ఇది ఈ చిత్రానికి పెద్ద విజయాన్ని చూపిస్తోంది. బయ్యర్లకు ఈ చిత్రం మంచి లాభాలను తెచ్చిపెడుతోందని చెప్పవచ్చు. దాదాపు అన్ని ఏరియాల్లో సినిమాకు సంబంధించిన బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఫినిష్ అయినట్లు టాక్. మరోవైపు, వైజాగ్ ప్రాంతంలో కూడా ఈ చిత్రం విశేష ఆదరణ పొందుతోంది. శనివారంఉదయం షోలు 34లక్షలవసూళ్లను నమోదు చేస్తే, ఆదివారం ఉదయం షోలు 40 లక్షల గ్రాస్‌ను అందుకున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని పూర్తిగా ఆదరిస్తున్న తీరును చూస్తుంటే, ఇది సీజన్ సక్సెస్‌గా నిలుస్తుందని అర్థమవుతోంది. బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఈ సినిమాను తమకు నిజమైన బొనాంజాగా భావిస్తున్నారు. మొదటిరోజు నుండి ఎక్కడా తగ్గకుండా వసూళ్లను నమోదు చేస్తూ బయ్యర్లకు సురక్షిత లాభాలను తెస్తోంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఆడియెన్స్‌ను థియేటర్లకు చేరువ చేసిన ఈ చిత్రం, తెలుగు సినిమాకు మరో బిగ్ హిట్ అని చెప్పవచ్చు. ఈ వీకెండ్‌తో పాటు వచ్చే రోజుల్లో కూడా ఈ సినిమా ఎంతమేరకు కలెక్షన్లను కొనసాగిస్తుందో చూడాలి. బయ్యర్లకు లాభాల పంటను అందించిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా నిజంగా పండగకు సరైన సక్సెస్‌గా నిలిచింది.

# 'కన్నప్ప' నుంచి 'లార్డ్ శివ' పోస్టర్




విష్ణు మంచు ప్రధాన పాత్రలో, ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం కన్నప్ప. అవా ఎంటర్‌టైమెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద మోహన్ బాబు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో చాలా మంది స్టార్ హీరోలు నటిస్తున్న విషయం తెలిసిందే. అన్నీ ఇండస్ట్రీల నుంచి స్టార్లను తీసుకు వచ్చారు. బాలీవుడ్ నుంచి అక్షయ్ కుమార్, మాలీవుడ్ నుంచి మోహన్ లాల్, టాలీవుడ్ నుంచి ప్రభాస్, కోలీవుడ్ నుంచి శరత్ కుమార్, ప్రభుదేవా వంటి వారిని ఈ ప్రాజెక్ట్ కోసం తీసుకు వచ్చారు. ఇప్పటికే ఈ సినిమాలో పలువురు పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేశారు. 'కన్నప్ప' టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఇక ఈ సినిమాలో శివుడి పాత్రలో నటిస్తున్న అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్ లో శివుడి పాత్రలో అక్షయ్ కుమార్ త్రిశూలం, ఢమరుకం పట్టి నాట్యం చేస్తున్నట్టు ఉంది. పోస్టర్ పై 'ముల్లోకాలు ఏలే పరమశివుడు భక్తికి మాత్రం దాసుడు' అని రాశారు. కాగా, 'కన్నప్ప' సినిమాలో శివుడిగా అక్షయ్ కుమార్ నటిస్తుంటే.. పార్వతి దేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఆమె పార్వతి దేవి లుక్‌ను కూడా విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రతీ సోమవారం ఈ చిత్రం నుంచి ఓ పోస్టర్ వస్తూనే ఉంది. అలా క్రమం తప్పకుండా అప్‌డేట్ ఇస్తూ మేకర్స్ కన్నప్ప సినిమాను జనాలకు దగ్గరగా చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను ఇప్పటికే చిత్రం యూనిట్ ప్రారంభించింది. ఈక్రమంలోనే బెంగళూరు, చెన్నై అంటూ చిత్రబృందం తిరుగుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి ఈ చిత్రం ఈ వేసవిలో ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# అక్కినేని అఖిల్ పెళ్లి డేట్ ఫిక్స్ ఎప్పుడంటే.



అక్కినేని యువహీరో అఖిల్ తన జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నాడు. ఇప్పటివరకు టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా పేరు పొందిన అఖిల్ త్వరలోనే వైవాహిక జీవితం ప్రారంభించబోతున్నాడు. ఇటీవల జైనాబ్ రవడ్జీ అనే యువతితో అఖిల్ నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుక హైదరాబాద్‌లోని నాగార్జున ఇంట్లో కుటుంబ సభ్యుల సమక్షంలో గోప్యతతో జరిగింది. ఈ హ్యాపీ న్యూస్‌ను స్వయంగా నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అఖిల్, జైనాబ్ కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ, వారి నిశ్చితార్థాన్ని అధికారికంగా ప్రకటించారు. దీంతో అక్కినేని ఫ్యామిలీ అభిమానుల్లో ఆనందం వెల్లువెత్తింది.తాజా సమాచారం ప్రకారం, అఖిల్-జైనాబ్‌ల వివాహం మార్చి 24న జరగనుందని తెలుస్తోంది.ఇరు కుటుంబాలు ఇప్పటికే వివాహ తేదీని ఖరారు చేశాయి. ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నాగార్జున ప్రత్యేకంగా ప్రణాళికలు వేస్తున్నారని సమాచారం. ఈ అట్టహాసమైన పెళ్లి వేడుకకు టాలీవుడ్, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను ఆహ్వానించనున్నారు. సినీ సెలబ్రిటీలతో పాటు క్రికెటర్లు కూడా ఈ పెళ్లికి హాజరుకానున్నారు. వివాహం గురించి వార్తలు వైరల్ కావడంతో అక్కినేని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.గతంలో అఖిల్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకుని, అనంతరం దానిని రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు జైనాబ్‌తో పెళ్లికి అన్ని సిద్ధమవుతున్నాయని సమాచారం. ఇటీవలే నాగచైతన్య-శోభితల వివాహం గ్రాండ్‌గా జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అఖిల్ పెళ్లి వేడుకతో మరోసారి అక్కినేని ఇంట సందడి మొదలవుతోంది. పెళ్లి తేదీ దగ్గరపడుతున్నకొద్దీ అభిమానుల ఆనందం మరింత పెరుగుతోంది. ఈ పెళ్లి అట్టహాసంగా జరిగి, సినీ ఇండస్ట్రీలో భారీ చర్చకు కారణమవుతుందని అనిపిస్తోంది. అఖిల్ వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని కోరుకుంటూ అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ప్రముఖ సినీనటుడు విజయ రంగరాజు మృతి



ప్రముఖ సినీనటుడు విజయ రంగరాజు సోమవారం మృతి చెందారు. విజయ రంగరాజు అలియాస్ రాజ్ కుమార్ చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. వారం క్రితం హైదరాబాద్‌లో ఒక సినిమా షూటింగ్‌లో గాయపడ్డ రంగరాజు చికిత్స కోసం చెన్నైకు వెళ్లారు. ఈ క్రమంలో ఆయనకు గుండెపోటు వచ్చి మరణించారు. రంగరాజుకు ఇద్దరు కూమార్తెలున్నారు. గోపీచంద్ 'యజ్ఞం' సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు దక్కింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ఫైట్ మాస్టర్‌గా, ఫైటర్‌గా, విలన్‌గా అన్ని భాషల్లో కలుపుకుని దాదాపు ఐదు వేలకు పైగా సినిమాల్లో రంగరాజు పనిచేశారు. 1994లో వచ్చిన భైరవ ద్వీపం చిత్రంతో తెలుగు పరిశ్రమకు పరిచయమయ్యారు. పుట్టింది పూణెలో అయినా ముంబయిలోనే పెరిగారు. జాకీ ష్రాఫ్, రంగరాజు ఒకే స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గుంటూరుకు షిఫ్ట్ అయి అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేశారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.